


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 165 | శనివారం 26 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 165 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 26 SATURDAY JUIY 2025 PAGES : 8 Rs :2-00

## చంద్రబాబు కేబినెట్‌లోకి స్పీకర్ అయ్యన్న పాత్రుడు..?

అమరావతి: ఏపీలో త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే వార్తలు జోరుగా ప్రచారంలో ఉన్నాయి. వచ్చే నెల అంటే ఆగస్టులోనే ఈ మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని తేదీతో సహా ప్రచారంలో ఉంది.అయితే ఈ వార్తలను టీడీపీ ఖండించింది. అలాంటి ఆలోచనే లేదని కూడా తన అధికారిక ఫ్యాక్ట్ చెక్ ఎక్స్ హ్యాండిల్‌లో స్పష్టం చేసింది. ఈ స్పష్టత ఇచ్చినప్పటికీ కూడా ఇంకా మంత్రి వర్గ విస్తరణ వార్తలకు మాత్రం బ్రేక్ పడలేదు. టీడీపీ ముఖ్యనేతలు మాత్రం మంత్రి వర్గ విస్తరణ ఉందని తమ సన్నిహితుల దగ్గర చెబుతున్నారట. ఇందులో భాగంగానే కొందరు నేతలు కూడా కేబినెట్‌లో చోటు కోసం తమ ప్రయత్నాలు సాగిస్తున్నారు. అయితే సీఎం చంద్రబాబు మనసులో మాత్రం ఈ సారి సీనియర్లకు చోటివ్వాలనే ఆలోచన ఉన్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.ఆంధ్రప్రదేశ్‌లో మంత్రి వర్గ విస్తరణ జరిగితే చంద్రబాబు సీనియర్లకు చోటు ఇవ్వాలని భావిస్తున్నారు. చంద్రబాబు కేబినెట్‌లో ముగ్గురు నుంచి ఆరుగురిపై వేటు పడే అవకాశం ఉన్నందున... ఇప్పటికే పలువురి పేర్లు ప్రచారంలో ఉన్నందున సీనియర్లు తమకు ఈ బెర్తు దక్కుతుందనే ఆశతో ఉన్నారు.ఆ మేరకు ప్రయత్నాలు కూడా ప్రారంభించారు. అయితే వీరినెవరినీ కాదని చంద్రబాబు ఎవరైతే జగన్‌కు సరైన కౌంటర్ ఇస్తారో... పార్టీకి వీరవిధేయుడిగా ఉంటారో అలాంటి సీనియర్‌కు అవకాశం కల్పించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు మదికి ప్రస్తుత స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేరు తట్టిందని పార్టీలోని పలువురు



చర్చించుకుంటున్నారు.ప్రస్తుతం ఉన్న మంత్రులెవరూ జగన్‌ను కార్నర్ చేయలేకపోతున్నారనే ఫీలింగ్ పార్టీ అధిష్టానంలో ఉందట. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అయ్యనపాత్రుడిని అప్పటి వైసీపీ సర్కార్ ఇబ్బందులు పెట్టినప్పటికీ వాటన్నిటినీ ధైర్యంగా ఎదుర్కొని జగన్ ప్రభుత్వంపై అయ్యన్న పాత్రుడు విరుచుకుపడిన తీరు నాడు రెండు తెలుగు రాష్ట్రాలు చూశాయి. అప్పట్లో అయ్యన్న పాత్రుడి పేరు మారుమోగిపోయింది. ఇక కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అయ్యన్న పాత్రుడికి మంత్రి పదవి తప్పకుండా వస్తుందని భావించారు. అయితే అనూహ్యంగా ఆయనకు స్పీకర్ పదవి ఇస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మాటలతో తూటాలు పేల్చే అయ్యన్న పాత్రుడి నోరును కట్టేసినట్టయ్యింది.ఉదాహరణకు జగన్ కార్ టైర్ కింద పడి ఒక వ్యక్తి చనిపోయిన కూడా మంత్రులు ఎవ్వరూ కూడా అనుకున్న విధంగా స్పందించలేదు, అదే అయ్యన్న రాజ్యాంగబద్ధ పదవి లో వున్నారు కాబట్టి సరిపోయింది లేకపోతే తన గొంతుని గట్టిగా వినిపించేవాడు అని కార్యకర్తలు అందరి నుంచి వచ్చే సమాధానం. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఉత్తరాంధ్ర నేత అవసరం చంద్రబాబుకు తప్పనిసరైందని పార్టీలో ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఒకవేళ మంత్రివర్గ విస్తరణ ఉంటే అయ్యన్న పాత్రుడిని కేబినెట్‌లోకి చంద్రబాబు తీసుకుంటారనే వార్త టీడీపీ పొలిటికల్ సర్కిల్స్‌లో షికారు చేస్తోంది.ఇక అయ్యన్న పాత్రుడు టీడీపీ సైనికుడిలా ఎలాంటి పోరాటపటిమ కనబర్చారో అందరికీ తెలిసిందే.తనను వైసీపీ సర్కార్ ఇబ్బంది పెట్టిన సమయంలో పార్టీ క్యాడర్ నిరుత్సాహానికి గురికాగా వారిలో ధైర్యం నింపేందుకు ఏనాడు బయటకు రాని తన భార్యను తీసుకొచ్చి వార్డు మెంబర్‌గా నిలబెట్టాడంటే ఆయన తెగింపు ఏమిటో అర్థమవుతోందని పలువురు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.అలాంటి రాజీ లేని పోరాటం చేసిన నాయకులూ ఉంటే కార్యకర్తల్లో స్ఫూర్తి, ఉత్సహాన్ని నింపగలరు అనే ఉద్దేశంతో మంత్రి పదవికి ఎంపిక చేసే అవకాశాలున్నాయని అనలిస్టులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇవన్నీ పరిశీలించిన మీదట ఒకవేళ మంత్రి వర్గ విస్తరణ జరిగితే అయ్యన్న పాత్రుడిదే ఫస్ట్ ఛాయిస్ ఉంటుంది, ఉండాలనేది టీడీపీ నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారు. చంద్రబాబు కూడా సీనియర్లకు ప్రాతినిథ్యం కల్పించాలనే కృతనిశ్చయంతో ఉన్నారు కాబట్టి, అయ్యన్న పాత్రుడిని తన కేబినెట్‌లోకి తీసుకునే అవకాశాలెక్కువున్నాయనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు రాజకీయ పరిశీలకులు.

## మిథున్ రెడ్డికి ఇంటి భోజనం, అటెండర్ సౌకర్యంపై ఏసీబీ కోర్టులో జైళ్ల శాఖ పిటిషన్




అమరావతి: వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి జైలులో ఇంటి భోజనం అనుమతించలేమని, అటెండర్ సౌకర్యం కల్పించలేమని జైళ్ల శాఖ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. మద్యం కుంభకోణం కేసులో మిథున్ రెడ్డి అరెస్టైన విషయం తెలిసిందే.జైలులో ప్రత్యేక వసతులు కల్పించాలని కోరుతూ మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. జైలులో ప్రత్యేక వసతుల కల్పనకు కోర్టు అనుమతినిచ్చింది. వెస్ట్రన్ కమోడ్‌తో కూడిన ప్రత్యేక గదిని ఏర్పాటు చేయడంతో పాటు ఒక సహాయకుడు, అవసరమైన మందులు, మంచం, దుప్పటి, దిండు, వాటర్ బాటిల్స్, కూలర్, పేపర్, పెన్ను, టేబుల్, ప్రొవిజన్ ఉంటే టీవీని అనుమతించాలని కోర్టు పేర్కొంది.అయితే, జైలులో ఆయనకు ఇంటి భోజనం అనుమతించలేమని ఏసీబీ కోర్టులో జైళ్ల శాఖ పిటిషన్ దాఖలు చేసింది. అటెండర్ సౌకర్యం కల్పించలేమని పేర్కొంది. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని మిథున్ రెడ్డిని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

## ఏపీలో మెట్రో ప్రాజెక్టులు.. రెండు కన్సల్టెన్సీలతో ఒప్పందం



విజయవాడ: విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టులకు నిధుల కేటాయింపునకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంతో దానికి సంబంధించిన ప్రక్రియ ఊపందుకుంది.మెట్రో ప్రాజెక్టు, పర్యవేక్షణ, సాంకేతిక సహకారంపై కన్సల్టెన్సీలతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది. మంత్రి నారాయణ సమక్షంలో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్ట్రా, టిప్సా కన్సల్టెన్సీల ప్రతినిధులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. విశాఖ, విజయవాడ మెట్రో మొదటి దశ పనుల్ని మూడేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు.విశాఖ మెట్రో ఫేజ్ 1లో భాగంగా 46.23 కి.మీ పనులకు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. ఫేజ్ 2లో మరో 30 కి.మీ ఉంటుందన్నారు. విజయవాడ మెట్రోకు రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామని తెలిపారు.

## ఏపీ ఆయుష్ విభాగంలో 358 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ఆమోదం




అమరావతి: ఏపీ ఆయుష్ విభాగంలో 358 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 71 మంది డాక్టర్లు, 26 జిల్లాలకు ప్రోగ్రాం మేనేజర్లు, సహాయకులతో పాటు 90 మంది పంచకర్మ థెరపిస్టులతో కలిపి మొత్తం 358 మంది నియామకాలకు మంత్రి ఆమోదం తెలిపారు.ఆయుష్ సేవల విస్తరణ కోసం సత్వర నియామకాలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనా కాలంలో ఆయుష్ సేవలపై కేవలం రూ.37 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024-25 సంవత్సరానికి కేంద్రం ఆమోదించిన స్టేట్ యాన్యువల్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టామని మంత్రి వివరించారు.

## ప్రజల తలరాతలు మార్చే నాయకుడు చంద్రబాబు

### నిమ్మల రామానాయుడు



అమరావతి: నాయకుడంటే ప్రజల తలరాతలు మార్చే చంద్రబాబులా ఉండాలి కానీ తలకాయలు తీసేలా ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ రోజు తిరుపతి నియోజకవర్గంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై పొగడ్తల వర్షం కురిపించారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై మంత్రి నిమ్మల మండిపడ్డారు. తలకాయలు అయినా, మామిడి కాయలు అయినా తొక్కించుకుంటూ పోతున్నాడని ఆరోపించారు. ప్రజల తలకాయలు తీసే నేత జగన్ అంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఏపీలో మళ్లీ జగన్ అధికారంలోకి రాడనే భరోసా ఇవ్వాలని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారని చెప్పారు. పారిశ్రామి కవేత్తలను జగన్ అంతలా భయపెట్టాడని ఆరోపించారు.

**స్వల్పకాలంలోనే మంచి ప్రభుత్వమని పేరు..**

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలతో స్వల్ప కాలంలోనే మంచి ప్రభుత్వమనే పేరు తెచ్చుకున్నామని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. తొలి ఏడాదిలోనే 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీ, అన్న క్యాంటీన్లతో రోజుకు 2.5 లక్షల మందికి భోజనం వంటి పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రాయలసీమలో ఏ ఇరిగేషన్ ప్రాజెక్టు చూసినా గుర్తొచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబులేనని చెప్పారు. వైసీపీ నేతలు తమ కక్షలు తీర్చుకోవడానికి, ప్రజలను వేధించడానికే మళ్లీ అధికారంలోకిరావాలని ఆశపడుతున్నారని మంత్రి నిమ్మల ఆరోపించారు.

## అసెంబ్లీ సీట్ల పెంపుపై సుప్రీం కీలక ఆదేశాలు, ఇక..!

అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాల పెంపు పైన సుప్రీం కీలక ఆదేశాలు ఇచ్చింది. 2014లో రాష్ట్ర విభజన సమయంలో పార్లమెంట్ ఆమోదించిన ఏపీ పునర్విభజన చట్టం మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అసెంబ్లీ స్థానాలను పెంచాల్సి ఉంది. దీని పైన ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి సుప్రీం లో పిటీషన్ దాఖలు చేసారు. జమ్మ కశ్మీర్‌లో పునర్విభజన సమయంలో.. ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. దీని పైన విచారణ చేసిన సుప్రీం కోర్టు పిటిషన్‌ను కొట్టివేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది.తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సుప్రీంకోర్టు లో దాఖలైన పిటీషన్ ను సుప్రీం కోర్టు కొట్టి వేసింది. పునర్విభజన చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి 2022లో పిటిషన్ దాఖలు చేశారు. జమ్మ కశ్మీర్‌లో పునర్విభజన సమయంలో.. ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడి




ధర్మాసనం ఇవాళ విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం తెలిపింది.2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఈ పిటిషన్‌ను అనుమతిస్తే మిగతా రాష్ట్రాల నుంచి కూడా డీలిమిటేషన్‌పై పిటిషన్లు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. జమ్ము కశ్మీర్‌పై ప్రత్యేక దృష్టిసారించారన్న వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. జమ్ము కశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి మినహాయించడం.. ఏకపక్షం, వివక్షం కాదని చెబుతూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఆర్టికల్ 170(3) ప్రకారం రాష్ట్రాల అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనపై పరిమితులు ఉండే అవకాశముందని పేర్కొంది.ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం ఇచ్చిన ప్రతిపాదనలో మార్పులు చేయడం కేంద్రం నిబంధనల ప్రకారమేనని వివరించింది. ఏపీ, తెలంగాణ లను మినహాయించి కొత్తగా రూపొందించిన జమ్ము కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం అసెంబ్లీ పార్లమెంటు నియోజకవర్గం మాత్రమే పునర్విభజన చేయడం అసమంజసమని పేర్కొన్న పిటీషనర్ల వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఆర్టికల్ 170(3) ప్రకారం రాష్ట్రాల అసెంబ్లీ నియోజకవర్గాల పునర్వి భజనపై పరిమితులు ఉండే అవకాశముందని పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌లో నియోజకవర్గాల పున ర్వ్యవస్థీకరణ రాజ్యాంగ పరిధిలోనే జరిగిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కాగా, ఈ తీర్పుతో తెలుగు రాష్ట్రాల్లో జనగణన పూర్తయిన తరువాతనే సీట్ల పెంపు పైన స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## కేంద్రం మౌనం వేళ..

## ధన్‌ఖడ్‌కు విపక్షాల వీడ్కోలు విందు..!

న్యూఢిల్లీ ఉప రాష్ట్రపతిగా ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ రాజీనామా చేస్తూ జగదీప్ ధన్‌ఖడ్ తీసుకున్న అనూహ్య నిర్ణయం దేశ రాజకీయాల్లో సంచలనం రేపింది.ఆయనకు అధికారికంగా వీడ్కోలు పలుకుదామని ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినా ఎలాంటి స్పందన రాలేదని తెలుస్తోంది. దాంతో విపక్షాలే ఆయనకు వీడ్కోలు విందు ఇచ్చేందుకు ఏర్పాట్లుచేశాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆ కార్యక్రమానికి ఆయన్ను ఆహ్వానించినట్లు సమాచారం. అనారోగ్య కారణాలతోనే రాజీనామా చేసినట్లు ధన్‌ఖడ్ పేర్కొన్నప్పటికీ విపక్షాలు మాత్రం అనుమానాలు వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ఆ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారమే ఆమోదించారు. కేంద్ర హోం శాఖ కూడా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం అటు ఎన్నికల సంఘం కూడా ఏర్పాట్లు ప్రారంభించింది. ఈనేపథ్యంలో ఆయనకు వీడ్కోలు పలకాలని ఇప్పటికే కాంగ్రెస్ కోరిందని, కానీ కేంద్రం మాత్రం మౌనం వహించిందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ధన్‌ఖఢ్‌కు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించాలని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. అయితే, కేంద్రం దీనిపై స్పందించలేదు. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జేపీ నడ్డా కూడా ఈ విషయంపై ఏం



మాట్లాడలేదని అధికార వర్గాలు తెలిపాయి. కేంద్రం అనుసరిస్తోన్న ఈ తీరు కూడా విపక్షాల అనుమానాలకు మరింత ఆజ్యం పోస్తోంది. ఇక, విపక్షాల ఆహ్వానాన్ని ధన్‌ఖడ్ అంగీకరించకపోవచ్చని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. తన అధికారిక నివాసాన్ని త్వరలోనే ఖాళీ చేసే యోచనలో ధన్‌ఖడ్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనకు సంబంధించిన వస్తువులను మంగళవారం నుంచే ప్యాక్ చేసుకోవడం మొదలుపెట్టినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పార్లమెంటు హౌస్ కాంప్లెక్స్ సమీపంలోని చర్చి రోడ్డులో కొత్తగా నిర్మించిన వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్‌కు జగ్‌దీప్ ధన్‌ఖడ్ గతేడాది ఏప్రిల్‌లో మారారు. ఉప రాష్ట్రపతి అధికార నివాసం, కార్యాలయంగా ఉండే ఆ వీపీ ఎన్‌క్లేవ్‌ను సెంట్రల్ విస్టా డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించారు. గత 15 నెలలుగా జగ్‌దీప్ ధన్‌ఖడ్ అక్కడే నివాసముంటున్నారు.

# విపత్తులు ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**

**మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలి**

**తీర ప్రాంతంలోని గుడిసెలు, సిమెంటు రేకుల ఇళ్లను ముందస్తుగా గుర్తించాలి**

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి**




రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 25: వర్షాకాలంలో తుపాను హెచ్చరికల నేపథ్యంలో విపత్తును ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విపత్తు నిర్వహణ, నిర్మూలన ప్రణాళికపై జిల్లా, మండల స్థాయి అధికారులతో శుక్రవారం అయినా సమావేశం నిర్వహించారు. ఎగువ ప్రాంతాలలో అధికంగా వర్షాలు కురుస్తున్నందున కృష్ణానది వరద విపత్తును దృష్టిలో ఉంచుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తును ఎదుర్కోవడానికి ముందస్తుగా ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాకు తుపాను, అధిక వర్షాలు, వరద విపత్తు నష్టాన్ని తెచ్చే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఆలమట్టి, శ్రీశైలం, నాగార్జున సాగర్, కృష్ణ బ్యారేజి 90% నిండుగా ఉండడంతో ఎగువ నుంచి వరదా వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కృష్ణానది కరకట్టపై నివాసముంటున్న గృహాల సర్వే చేయాలన్నారు. కరకట్టకు గండ్లు పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక, కంకర బస్తాలు సిద్ధం చేసుకుని కట్టను బలోపేతం చేయాలన్నారు. మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తీర ప్రాంత మండలాలలో గుడిసెలు, సిమెంటు రేకుల ఇళ్లను ముందస్తుగా గుర్తించాలని కలెక్టర్ చెప్పారు. తీరానికి పది కిలోమీటర్ల మేర తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. గర్భిణీలు, వృద్ధులు, మంచం పట్టిన వారు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు, చిన్నారులను గుర్తించి వివరాలు సిద్ధంగా ఉంచాలన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు, గ్యాస్ సిలిండర్, డీజిల్, కిరోసిన్, జనరేటర్లు, చెట్లు తొలగించడానికి యంత్రాలు, తదితరరమైన యంత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణకు మందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, ఆర్ డి ఓ లు, జిల్లా అధికారులు, వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగాలబర్తీకి కసరత్తు


శాఖ పిడి రాధా మాధవి, సిడిపిఓలు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 25: ఐసిడిఎస్ లోని అంగన్వాడి ఉద్యోగాలకు జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్ అధ్యక్షతన శుక్రవా రం స్థానిక కలెక్టరేట్లో ఇంటర్వ్యూలు జరిగాయి. నాలుగు అంగన్వాడి కార్యకర్తల పోస్టులకు 12 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అలాగే 49 అంగన్వాడి ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు జరగ్గా 95 మంది అభ్య ర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ

# స్వాతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**




రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 25: స్వాతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం ఏర్పాట్లపై ముందస్తు సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. పోలీస్ కవాతు మైదానాన్ని ముస్తాబు చేయాలని, జిల్లా ప్రగతి చాటి చెప్పాలా ఉండాలన్నారు. అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విశేష సేవలు అందించిన ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో సత్కరించడానికి అర్హులైన వారిని గుర్తించాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించడానికి ఘనంగా ఆహ్వానించాలన్నారు. వైద్య శిబిరాలు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రామాపురం బీచ్‌లో యువకులకు తప్పిన పెను ప్రమాదం....



రాయల్ జర్నలిజం(చీరాల) జూలై 25: బాపట్ల జిల్లాలోని వాడరేవు, రామాపురం బీచ్ లకు యాత్రికులు ఎక్కువ సంఖ్యలో వస్తుండడంతో యాత్రికుల రక్షణ కొరకు పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం వాడరేవు సముద్ర తీరంలో ముగ్గురు యువకులు అలల తాకిడికి సముద్రంలో కొట్టుకుపోతుండగా డ్రోన్ సహాయంతో వారిని గుర్తించిన చీరాల రూరల్ ఎస్.ఐ చంద్రశేఖర్ వెంటనే ఆ ప్రదేశంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిని, గజ ఈతగాళ్ళను అప్రమత్తం చేసి యువకుల ప్రాణాలను కాపాడినారు. వివరాలలోకి వెళితే జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ మోయిన్ సూచనల మేరకు యాత్రికుల భద్రత నిమిత్తము స్థానిక పోలీసులు, గజ ఈతగాళ్ళను వాడరేవు, రామాపురం సముద్రతీరాల వెంబడి పోలీస్ అధికారులు నియమించారు. శుక్రవారం మార్టూరు మండలం కోలలపూడి గ్రామంలో అంకాలమ్మ తల్లి కొలుపుల సందర్భంగా గ్రామానికి చెందిన సుమారు 1000 మంది యాత్రికులు వాడరేవు సముద్ర తీరంలో స్థానాలు ఆచరించడానికి వచ్చినారు. వారిలో ముగ్గురు యువకులు సముద్రంలో ఎక్కువ లోతుకు వెళ్లి మునుగుతుం డడంతో ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి యువకులు సముద్రంలోకి కొట్టుకుపోతుండగా డ్రోన్ సహాయంతో యువకులను గుర్తించిన చీరాల రూరల్ ఎస్సై చంద్రశేఖర్ వెంటనే విధులలో ఉన్న పోలీస్ సిబ్బందిని, గజ ఈతగాళ్లను అప్రమత్తం చెయ్యడంతో వారు వేగంగా స్పందించి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి ఈదుకుంటూ వెళ్లి కొట్టుకుపోతున్న ముగ్గురు యువకులను కాపాడి ఒడ్డుకు తీసుకొని వచ్చినారు. ఈపురుపాలెం ఎస్సై యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారితో పాటు వచ్చిన గ్రామస్తులకు క్షేమంగా అప్పగించారు. పోలీసులు శరవేగంగా స్పందించి ముగ్గురు యువకుల ప్రాణాలను కాపాడిన తీరు పట్ల యాత్రికులు హర్షం వ్యక్తం చేసినారు. యాత్రికుల రక్షణ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి, చీరాల రూరల్ ఎస్.ఐ చంద్రశేఖర్ లకు కృతజ్ఞతలు తెలిపినారు. తమ ప్రాణాలు సైతం లెక్క చెయ్యకుండా శరవేగంగా స్పందించి సముద్రంలోకి దూకి ఆపదలో ఉన్న ముగ్గురు యువకుల ప్రాణాలను రక్షించిన పోలీస్ సిబ్బందిని, గజఈతగాళ్లను, సముద్ర తీరంలో డ్రోన్ లతో పటిష్ట నిఘా ఉంచిన రూరల్ ఎస్.ఐ ని జిల్లా ఎస్పీ అభినందించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని చీరాల వాడరేవు, రామాపురం సముద్రతీరాలకు వచ్చే యాత్రికులకు రక్షణ కొరకు పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. గతంతో పోలిస్తే మెరుగైన భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్కువ సంఖ్యలో పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్లను సముద్రతీరం వెంబడ నియమించడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని డ్రోన్ లతో నిఘా ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామన్నారు. ఎక్కువ లోతుకు వెళ్ళే యాత్రికులను హెచ్చరించడానికి పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశామన్నారు. యువత పోలీస్ వారి హెచ్చరికలు, సూచనలను పెడచెవిన పెట్టి



ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారన్నారు. పోలీస్ శాఖ యాత్రికుల భద్రత, రక్షణ కొరకు పలు సూచనలు, నిబంధనలు చెయ్యడం జరుగుతుందని ప్రజలు గ్రహించాలన్నారు. వాటిని తప్పనిసరిగా యాత్రికులు పాటించాలన్నారు. మద్యం సేవించి సముద్రంలోకి దిగినా, పోలీస్ హెచ్చరికలను ఆచరించకపోయిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వేలో పక్కాగా అర్హులైన వారి పేర్లు మాత్రమే ఉంచాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 25: సామాజిక వెనుకబాటులో ఉన్న ఎస్టీలు, విభిన్న ప్రతిభావంతులను ఆదరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎస్టీలు, విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతిపత్రాల ద్వారా కలెక్టర్ కి విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. నిరాదరణకు గురైన వారి పట్ల బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ చెప్పారు. సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలుగా ఉన్న ఎస్టీల హక్కులు సంరక్షించాలన్నారు. పి 4 అమలులో బంగారు కుటుంబాలను మార్గదర్శిలకు అనుసంధానించాలన్నారు. నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే పక్కాగా పూర్తి చేసి అర్హులైన వారి పేర్లు మాత్రమే ఉంచాలన్నారు. మార్గదర్శిల సహాయం నేరుగా బంగారు కుటుంబాలకు చేరాలన్నారు. బంగారు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి చేయూతను అందించాలన్నారు. సహాయం ఎలా అందించాలో మార్గదర్శిలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయ సేకరణలో స్పందన సంతృప్తి స్థాయిలో ఉండాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించడంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ సేవలన్నింటిపై నేరుగా ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తుందన్నారు. అధికారులు వీటిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సూర్య ఘర్ పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. సౌర శక్తిని వినియోగించుకునేలా ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో మిగిలిన నగదును ప్రభుత్వానికి తక్షణమే తిరిగి చెల్లించాలని కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. అలా చెల్లించకుండా ఉన్న వారికి తక్షణమే చార్జిమెమోలు జారీ చేయాలన్నారు. ఒకటో తేదీన ప్రారంభమయ్యే పింఛన్ పంపిణీ ప్రక్రియ సజావుగా సాగడానికి నగదు పంపిణీ సిబ్బందిని మ్యాపింగ్ చేయాలన్నారు. సచివాలయాల సిబ్బంది బదిలీల ప్రక్రియ ముగియగానే డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లకు పింఛన్ పంపిణీ బాధ్యత కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి జిల్లా సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో వేగేశన "సుపరపాలనలో తొలి అడుగు"

**కొత్త నందాయపాలెం గ్రామంలో అపూర్వ స్పందన :ఏడాది పాలనపై అడుగడుగునా ప్రజల ఆనందోత్సాహం**



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 25: కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కొత్త నందాయపాలెం గ్రామంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ముందుగా ఐదరపేట నుండి కొత్త నందాయపాలెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కొత్త నందాయపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి అపూర్వ స్పందన లభించింది అక్క చెల్లెమ్మలు, ప్రజలు ఎదురొచ్చి పూలమాలు వేసి హారతులు పట్టి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి ఇంట్లోకి సాదరంగా ఆహ్వానించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు పాలనలో ప్రభుత్వం పై తమకున్న నమ్మకాన్ని చాటి చెప్పారు. గ్రామస్థుల ఆనందోత్సాహాల మధ్య ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అందించిన సంక్షేమం వివరాలు తెలియజేసి కరపత్రాలను పంపిణి చేశారు.. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు,బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, రూరల్ పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు అష్ఫల్, కొత్త నందాయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు రావి రామి



రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# పి4 చరిత్రను తిరగరాయబోయే కార్యక్రమం...

- 2029 నాటికి "జీరో పావర్టీ " ధ్యేయంగా ఆలోచిస్తున్నాం
- పి3 వలన సంపద సృష్టించబడింది
- సంపద వలన ఉపాధి రావాలి, పేదరికం పోవాలి, జీవన ప్రమాణం పెరగాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 25: పి4 కార్యక్రమంలో నేనున్నానంటూ కుప్పం నియోజకవర్గంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శుక్రవారం సాయంకాలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయం నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర పి-4 కార్యక్రమం అమలు గురించి ఆయన జిల్లా కలెక్టర్లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు హాజరయ్యారు. బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ను 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు నిర్దేశిత లక్ష్యాలను పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక పెరిగింది అన్నారు. 2029 నాటికి జీరో పావర్టీ ధ్యేయంగా ఆలోచిస్తున్నామని అన్నారు. 2029 నాటికి ఆర్థిక అసమానతలు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. దేశంలో పి3 ఆర్థిక సంస్కరణలు వచ్చిన తర్వాత రోడ్లు, విమానాశ్రయాలు, పోర్టులు, టెలికం, కళాశాలలు పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో ముందుకు వచ్చాయని అన్నారు. దీనివలన ప్రజలకు మెరుగైన వసతులు వచ్చాయన్నారు. అదే సమయంలో ఆర్థిక అసమానతలు పెరిగాయని అన్నారు. పి3 వలన సంపద సృష్టించబడిందని అన్నారు. సంపద ఎవరైతే సృష్టించారో వారికి ఆదాయం పెరిగిందని, దానివల్ల వారు సంపన్నులయ్యారని, చివర ఉన్నవారికి అనుకూలం జరగలేదని ఆయన అన్నారు. అటువంటి వారి కొరకు రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఒక కుటుంబాన్ని అభివృద్ధి చేయాలంటే, కుటుంబ సాధికారత పెరగాలన్నారు. దీని కొరకు పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ (పి4)కార్యక్రమాన్ని తీసుకురావడమైందని అన్నారు. ఇది ఒక చరిత్రను తిరగరాయబోయే కార్యక్రమం అని అన్నారు.ఆగస్టు 15 తేదీలోపు 15 లక్షల మందిని దత్తత తీసుకోవడానికి, మార్గదర్శులను బంగారు కుటుంబాలను నిర్ధారించాలని అన్నారు. 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడానికి లక్ష 50వేల మంది మార్గదర్శకులు కావాలన్నారు. ఒక్కో మార్గదర్శికి సుమారు 7 నుండి 9 కుటుంబాల దత్తత ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 5 లక్షల 74 వేల 811 మంది బంగారు కుటుంబాలను, 57 వేల 503 మంది మార్గదర్శకులను నిర్ధారించినట్లు ఆయన తెలిపారు. మొదటి ఫేస్ లో 15 లక్షల కుటుంబాల దత్తత కు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, నియోజకవర్గ స్థాయిలో బాడీలను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. గ్రామంలో సచివాలయ సిబ్బంది ఆ ఊరు నుండి బయటకు వెళ్లి అభివృద్ధి చెందిన వారి యొక్క వివరాలను సేకరించి వారిని మార్గదర్శకులుగా చేర్చాలన్నారు. అధికార యంత్రం, ప్రజాప్రతినిధులు, ఎన్నారైలు, పెద్దపెద్ద ఎంఎస్ఎమ్ఈలను మార్గదర్శకులుగా చేర్చాలని అన్నారు. మార్గదర్శకులు కేవలం డబ్బు ఇవ్వటమే ప్రధానం కాదని, ప్రభుత్వం ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని, వాటిని అందజేసి ఆ కుటుంబాలకు సూచనలు, సలహాలు ఇస్తూ వారిని ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక కుటుంబాన్ని దత్తత తీసుకొని వారిని ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. సంపద వలన ఉపాధి రావాలి,పేదరికం పోవాలి, జీవన ప్రమాణం పెరగాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చే సంతృప్తి మరియు ఏ కార్యక్రమం నుండి రాదని అన్నారు. ఒక బంగారు కుటుంబాన్ని అభివృద్ధి చేస్తే వారు భవిష్యత్తులో మార్గదర్శించుకునిగా తయారయ్యే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఇది నిరంతరం జరిగే ఒక ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ మనసుపెట్టి పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, డ్వామా పిడి విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, సిపిఓ షాలేం రాజు, బాపట్ల ఆర్డిఓ గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.



## ఏపీఎస్ ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం..

# కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి రాంప్రసాద్ రెడ్డి


-రాష్ట్రంలో త్వరలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు నడుపుతాం
-సంస్థను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 25: బాపట్ల రాష్ట్రంలో ఏ.పి.ఎస్. ఆర్.టి.సి సంస్థను బలోపేతం చేయడానికి తీసుకుంటామని రాష్ట్రరవాణా, క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బాపట్ల ఏపీఎస్ఆర్టీసీ బస్ డిపోను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులు ఎక్కువ సంఖ్యలో ఉన్న అతిపెద్ద సంస్థ ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ అని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ సంస్థను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో త్వరలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ సంస్థకు పూర్వ వైభవం తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. బాపట్ల బస్టాండ్ ను మోడల్ బస్టాండ్ గా తయారు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. బాపట్ల బస్టాండ్ లో టాయిలెట్ కాంప్లెక్స్ ను నిర్మించడానికి అలాగే సిమెంట్ రహదారులను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. బాపట్ల డిపోకు త్వరలో కొత్త బస్సులను కేటాయిస్తామని మంత్రి చెప్పారు. బాపట్ల నుండి తిరుపతి, శ్రీశైలం బెంగళూరు ప్రాంతాలకు ప్రత్యేక బస్ సర్వీసులను ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. ఆర్టీసీ కార్మికులకు నైట్ ఎలవేన్స్ 20 రూపాయల నుండి 130 రూపాయలకు పెంచామని ఆయన చెప్పారు. ఆర్టీసీ కార్గో సేవలను ఇంటింటికీ డెలివరీ చేసే విధంగా చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల జిల్లా కేంద్రం నుండి దర్శనీయ ప్రాంతాలకు బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. బాపట్ల సూర్యలంక తీరంకు ప్రతి శని, ఆదివారం పర్యాట కులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నందు న వారి సౌకర్యం కోసం బాపట్ల పట్టణం నుండి సూర్యలంక తీరం వరకు బస్సు సౌకర్యాము ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. బాపట్ల డిపోలో టాయిలెట్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. బాపట్ల బస్ డిపో అభివృద్ధికి చర్యలు తీసు కోవాల్సిందిగా మంత్రిని కోరారు. బాపట్ల డిపోకు ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేయ వలసిందిగా మంత్రిని కోరారు. జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు మంజూరు చేయవల సిందిగా శాసన సభ్యులు మంత్రిని కోరారు. బాపట్ల డిపోలో ఉత్తమ సేవలందించిన 7 గురు సిబ్బందికి మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లారెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేంద్రప్రసాద్, జిల్లా ప్రజా రవాణా రవాణా అధికారి డి. సామ్రా జ్యం, బాపట్ల డిపో మేనేజర్ పి.శ్రీమన్నారాయణ, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా అధికారులతో ఇంచార్జ్ కలెక్టర్ సమావేశం



మచిలీపట్నం : జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వారి సర్కులర్లు, చట్టాలు, నియమాలు తదితర డాక్యుమెంట్లు 15 రోజుల్లోగా ఆర్టీజీఎస్ లాగిన్ లో అప్లోడ్ చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉదయం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి వివిధ శాఖల జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆర్టిజిఎస్, పి 4 సర్వే, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, సచివాలయు ఉద్యోగుల విడుదల, చేరిక, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, ఐ గాట్ కర్మయోగి శిక్షణ, వీధి వ్యాపారుల సర్వే, కాలానుగుణ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్ టి జి ఎస్) లాగిన్ లోకి అన్ని ప్రభుత్వ కార్యాలయాల సర్కులర్లు, చట్టాలు, నియమాలు, ఉత్తర్వులు తదితర డాక్యుమెంట్లు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించిందన్నారు. ప్రతి జిల్లాకు 3 లక్షల డాక్యుమెంట్లు అప్లోడ్ చేయాలన్నది లక్ష్యం కాగా జిల్లాలో ఇప్పటివరకు కేవలం 3,300 మాత్రమే అప్లోడ్ చేశారన్నారు. ఈ ప్రక్రియను ముమ్మరంగా చేపట్టి వచ్చే 15 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు.జిల్లాలో ఐ గాట్ కర్మయోగి ఆన్లైన్ శిక్షణ తరగతులు పూర్తి చేయడంలో సరైన పురోగతి లేదని, సి ఎఫ్ ఎం ఎస్ గుర్తింపు సంఖ్య కలిగిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఈ నెలాఖరులోగా 15 కోర్సులను తప్పనిసరిగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పి 4 సర్వే కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని దీనిపై ప్రతిరోజు ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 68,000 బంగారు కుటుంబాలను, కేవలం 1817 మంది మార్గదర్శిలను గుర్తించడం జరిగిందన్నారు. నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న వారిని మార్గదర్శిలుగా గుర్తించాలన్నారు. అంతే కాకుండా బంగారు కుటుంబాల ఇంటింటికి తిరిగి వారి అవసరాలను ఏమిటో తెలుసుకుని వచ్చే ఆగస్టు నెల 5 వ తేదీలోగా వివరాలు సేకరించాలన్నారు. రోజుకు కనీసం 10 నుంచి 15% పురోగతి సాధించాల్సి ఉందన్నారు.జిల్లాలో 15వ ఆర్థిక సంఘం నిధులు 1000 కోట్ల రూపాయలు%ఎ% ఉన్నాయని, వాటిని ఖర్చు చేసి నివేదికలు పంపించాల్సి ఉందన్నారు. ఎందుకు ఎంపీడీవోలు తగిన చొరవ చూపి నిధులు ఖర్చు చేయాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ముందుగానే బ్యాంకుల నుండి డ్రా చేసుకొని సచివాలయ సిబ్బంది ఆగస్టు ఒకటవ తేదీన పంపిణీకి సిద్ధంగా ఉండాలన్నారు.ఇంకా కొన్ని చోట్ల పింఛన్ల మ్యాపింగ్ సరిగా చేయలేదని వెంటనే దానిపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు. ఇంకా కొన్నిచోట్ల బదిలీ అయిన సచివాలయ సిబ్బందిని విడుదల చేయలేదని వారిని వెంటనే విడుదల చేయాలని, వారు కొత్త ప్రాంతంలో వెంటనే చేరి ముందుగానే పింఛన్దారులు ఎక్కడ ఉన్నారో తెలుసుకుని పింఛన్లు పంపిణీ సజావుగా జరిగేలా ఒక రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలన్నారు. సచివాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేసుకొని పింఛన్ల పంపిణీ పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయని, మరో 4 రోజులు కూడా వర్షాలు పడే అవకాశం ఉన్నందున గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ వంటి కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండి గట్టి నియంత్రణ చర్యలు ముందస్తుగానే చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి పాముకాటు మందులు ఇతర కావలసిన మందులు అన్ని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.మంచినీటి జలాశయాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, మంచినీటి పరీక్షలు తరచూ చేస్తూ ఉండాలని మంచినీటి గొట్టాలు లీకేజీ లేకుండా తనిఖీ చేయాలని సూచించారు. గ్రామాలు, వార్డుల్లో పారిశుధ్యం సజావుగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. ఎక్కడా నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందకుండా గట్టి నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద మంచినీటి నమూనాలను ఎప్పటికప్పుడు పరీక్షించాలన్నారు.వీధి వ్యాపారులను 80 శాతం గుర్తించారని మిగిలిన వారిని కూడా గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.జిల్లాలో గృహ నిర్మాణాలు వేగవంతం కావాలని, పైకప్పు స్థాయి లో ఉన్న గృహాలు నుండి రూఫ్ క్యాస్టింగ్ వరకు రూఫ్ క్యాస్టింగ్ లో ఉన్న గృహాలు వచ్చే ఆగస్టు నెల 15వ తేదీ లోగా పూర్తయ్యేలా ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలన్నారు. ఆగస్టు మాసంలో గృహప్రవేశాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతి సాధించేందుకు ఇన్చార్జి అధికారిగా విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజును నియమించామన్నారు. వారు ప్రతిరోజు గృహ నిర్మాణం పై సమీక్షిస్తారన్నారు. పురోగతి సాధించని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లపై తగిన చర్యలు తీసుకొనుటకు ప్రతిపాదనలు పంపాలన్నారు.నిధులు మంజూరు చేసిన ఇల్లు కట్టుకోకపోతే సంబంధిత లబ్ధిదారుల నుండి వారికి మంజూరు చేసిన పైకాన్ని ఆర్ ఆర్ చట్టం ప్రకారం తిరిగి వసూలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తల్లికి వందనం పై ఏదైనా సమస్యలు ఫిర్యాదులు అందజేసి ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలన్నారు తక్షణమే పరిష్కరించాలన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజు, సిపిఓ భీమరాజు ఎన్ ఐ సి ఏడిఐఓ సెలీనా మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొనగా ఆన్లైన్లో డిఆర్డిఏ, మెప్మా పీడీలు హరిహరనాథ్, సాయిబాబు, మచిలీపట్నం గుడివాడ ఆర్డిఓ లు స్వాతి బాలసుబ్రమణ్యం, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, డి ఎల్ డి ఓ లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాను రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదాం

రోడ్లపై తిరిగే పశువుల్ని క్యాటిల్ షెడ్లకు తరలించాలి
రైతు బజార్లలో సదుపాయాలు కల్పించాలి
వ్యవసాయ మార్కెటింగ్ అధికారులతో సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం : రైతులకు గిట్టుబాటు ధరలు, వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు అందేలా చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దిశా నిర్దేశం చేశారు. మచిలీపట్నంలోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని రైతుబజార్లలో సదుపాయాలు మెరుగుపరచాలన్నారు. రైతు బజార్లకు విస్తృతమైన ప్రచారం కల్పించాలని సూచించారు. మరోవైపు రోడ్లపై పశువుల సంచారాన్ని నిర్మూలించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరం మేరకు క్యాటిల్ షెడ్లకు పశువుల్ని తరలించి వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. రోడ్లపై తిరిగే పశువుల రైతులకు కూడా అవగాహన కల్పించాలన్నారు.అనంతరం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన %గా%4 కార్యక్రమ ప్రత్యేక అధికారులు ఎంపీడీవో, మార్కెటింగ్ ఏడీతో చర్చించారు. పథకం అమలు, మార్గదర్శలు, బంగారు కుటుంబాల ఎంపిక గురించి అడిగి తెలుసుకున్నారు. %గా%4 కార్యక్రమం అమలులో జిల్లాను రోల్ మోడల్ గా మార్చాలని, అధికారులు ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

# మరోసారి సెక్రటేరియెట్‌లో ఊడిన పెచ్చులు...



హైదరాబాద్: కొత్త సెక్రటేరియట్ భవనం ప్రారంభం నుండి వివాదాలకు కేంద్రంగా మారుతోంది. వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా, నిర్మాణంలో నాణ్యత లోపించిందని విమర్శలు వస్తున్నాయి. తాజాగా, సీఎం కాన్వాయ్ వెళ్లే మార్గంలో పెచ్చులూడటంతో పెను ప్రమాదం తప్పింది. ఇదివరకే గోడలకు పగుళ్లు, నీటి లీకేజీలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటన భవనం భద్రతపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. అసలేం జరుగుతోంది అనే అంశాల గురించి పూర్తి స్థాయిలో తెలియాలంటే ఇది చదవండి.గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. నగరం నడిబొడ్డున వందల కోట్ల రూపాయలతో తెలంగాణకు కొత్త సెక్రటేరియట్ బిల్డింగ్ నిర్మించిన సంగతి తెలిసిందే. నిత్యం వేల మంది పర్యాటకులు సెక్రటేరియట్ బిల్డింగ్ సందర్శించడానికి వస్తుంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని.. పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ఇదంతా బాగానే ఉంది కానీ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన సెక్రటేరియట్ భవనం ప్రారంభం నుంచి విమర్శలు మూటగట్టుకుంటుంది.తెలంగాణ సమాజం ఎంతో ప్రతిష్టాత్మ కంగా భావించిన సెక్రటేరియట్ నిర్మాణంలో నాణ్యత పాటించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సెక్రటేరియట్ భవనానికి పలు చోట్ల పగుళ్లు, వాటర్ లీకేజీలు వంటి ఘటనలు వెలుగు చూశాయి. ఇక తాజాగా సెక్రటేరియట్ ప్రాంగణంలో పెద్ద ప్రమాదం తప్పింది. సెక్రటేరియట్ పెచ్చులూడి.. సీఎం కాన్వాయ్ వెళ్లే మార్గంలో పడ్డాయి. ఆ వివరాలు..హైదరాబాద్‌లోని సచివాలయ భవనంలో గురువారం సాయంత్రం మరోసారి పెచ్చులూడాయి. ఇన్నర్ లాన్‌లో ముఖ్యమంత్రులు, మంత్రుల కాన్వాయ్ వెళ్లే మార్గంపై సిమెంట్ పెచ్చులు ఊడి పడ్డాయి. అయితే అదృష్టవశాత్తు.. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో.. పెను ప్రమాదం తప్పింది. అయితే సెక్రటేరియట్ భవనం పెచ్చులూడటం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది ఫిబ్రవరి 12న కూడా ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. సచివాలయం ఆరో అంతస్తు నుంచి ఒక పెద్ద పెచ్చు భాగం ఊడి.. అక్కడ పార్క్ చేసి ఉన్న కారుపై పడింది. ఈ ఘటనలో కారు బాగా డ్యామేజ్ అయ్యింది. అప్పుడు కూడా అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఈ ఘటనపై గతంలో ఆర్ అండ్ బీ శాఖ పూర్తిస్థాయి విచారణ చేపట్టింది. అలానే కొన్ని రోజుల క్రితం ఓ కిటికీ అంచు ఊడిపడటంతో ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. సచివాలయ బిల్డింగ్ ప్రారంభం అయిన నాటి నుంచి ఏదో ఒక లోపం బయటపడుతూనే ఉంది. ఇప్పటికే సచివాలయంలో పలు చోట్ల వాటర్ లీకేజీలు, గోడలకు పగుళ్లు కనిపిస్తున్నాయి. ఇక తాజాగా మరోసారి పెచ్చులూడటం సంచలనంగా మారింది. ఈ ఘటనపై జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, ఉన్నతాధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో మరోసారి సచివాలయ నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాలపై అనుమానాలను రేకెత్తిస్తుంది. అయితే గతంలో పెచ్చులూడిన సందర్భంలో నిర్మాణ సంస్థ చర్యలు చేపట్టింది.

# ఏపీలో వారికి తల్లికి వందనం డబ్బులు రాలేదు..

## మరో 20 రోజుల్లో ఇస్తారు, ప్రభుత్వం క్లారిటీ




అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం కింద ఎస్సీ విద్యార్థులకు కేంద్రం వాటా నిధులు త్వరలో విడుదల చేయనుంది. 9, 10 తరగతులు, ఇంటర్ విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.382.66 కోట్లు విడుదల చేసింది. తల్లుల ఖాతాల్లో రూ.5,200 నుంచి రూ.10,972 వరకు జమ కానున్నాయి. నిధుల విడుదలలో జాప్యంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని అమలు చేసింది.. ఒక్కో విద్యార్థికి రూ.13వేల చొప్పున అకౌంట్‌లలో జమ చేసింది. అయితే రాష్ట్రంలో ఎస్సీ విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద అందించే డబ్బులపై క్లారిటీ ఇచ్చింది. వీరికి కేంద్రం వాటా నిధులు త్వరలో విడుదల కానున్నాయని సాంఘిక సంక్షేమ శాఖ తెలిపింది. 9, 10 తరగతులు, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఈ డబ్బులు అందుతాయి.. మొత్తం 3.93 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుంది అంటున్నారు. అయితే ఇప్పటికే వారి అకౌంట్‌లలో ఒక్కొక్కరికి రూ.5వేల నుంచి రూ.10వేల వరకు.. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.382.66 కోట్లు ముందుగానే విడుదల చేసింది. ఇప్పుడు కేంద్రం వాటా నిధులు కూడా మరో 20 రోజుల్లో విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తామని చెబుతున్నారు. తల్లికి వందనం డబ్బుల విషయంలో తల్లిదండ్రులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.'ఏపీ ప్రభుత్వం 9, 10 తరగతులు చదివే డే స్కాలర్ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,900 జమ చేస్తారు. అదే హాస్టల్స్‌లో ఉండే విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8,800 జమ చేస్తారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.5,200 నుంచి రూ.10,972 వరకు వారి సొంత ఖాతాల్లో జమ చేస్తారు. కేంద్రం వాటా నిధులు నేరుగా ఆధార్ అనుసంధానం ఉన్న బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి.. తల్లికి వందనం పథకంలో వారికి కొంత వాటాను కేంద్రం భరిస్తుంది. విద్యార్థులు లేదా వారి తల్లిదండ్రుల ఖాతాలకు ఈ డబ్బులు చేరుతాయి' అని సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ లావణ్య వేణి తెలిపారు.తల్లికి వందనం పథకంలో భాగంగా పలువురు విద్యార్థులకు అకౌంట్‌లలో రూ.13వేల కాకుండా రూ.8850 మాత్రమే జమ కావడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం స్పందించింది క్లారిటీ ఇచ్చింది. కొన్ని న్యూస్ పేపర్లలో కూడా తల్లికి వందనం డబ్బులు విడుదల చేయలేదంటూ కథనాలు ప్రచురించారు.. ఈ క్రమంలో ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది. కేంద్రం వాటాను త్వరలోనే బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తామని తెలిపింది.

# ఇది సార్ హైడ్రా పని తీరు అంటే.. ఫలించిన కృషి.. రెండు రోజుల్లోనే ఇలా..

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని నాలాల శుభ్రతకు 'హైడ్రా' బృందాలు నడుం బిగించాయి. శంకరపల్లి బుల్కాపూర్ నాలాను సమూలంగా శుభ్రం చేసి, బతుకమ్మ కుంట పరిరక్షణకు కృషి చేశాయి. ఈ కార్యక్రమాల ద్వారా నగర పౌరుల ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నారు. వర్షాకాలంలో వరద ముంపు నివారణకు నాలాల శుభ్రత ఎంతైనా అవసరమని అధికారులు తెలిపారు. హైడ్రా, జీహెచ్ఎంసీ సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్లు పేర్కొన్నారు.హైదరాబాద్ మహానగరంలో నాలాలు చెత్తతో నిండిపోయి దుర్వాసన వెదజల్లడం ఒక నిత్య సమస్యగా మారింది. ముఖ్యంగా.. శంకరపల్లిలోని బుల్కాపూర్ చెరువు నుండి హుస్సేన్ సాగర్‌కు వరదనీరు చేరే నాలా పరిస్థితి గతంలో అత్యంత దారుణంగా ఉండేది. ఎన్నిసార్లు శుభ్రం చేసినా, టన్నుల కొద్దీ వ్యర్థాలు మళ్లీ పేరుకుపోతూ ఉండేవి. అయితే.. నగరంలోని పలు ప్రాంతాల్లోని నాలాలను శుభ్రం చేయడంలో నిమగ్నమైన 'హైడ్రా' ప్రత్యేక బృందాలు బుల్కాపూర్ నాలా రూపురేఖలను పూర్తిగా మార్చివేశాయి.టోలీచౌక్ సమీపంలోని హకీంపేట ప్రాంతంలో రెండు రోజుల పాటు హైడ్రా సిబ్బంది అవిశ్రాంతంగా శ్రమించి, బుల్కాపూర్ నాలాను సమూలంగా శుభ్రం చేశారు. ఈ అసాధారణ కృషికి ముందు నాలా ఒకలా ఉండగా, పారిశుద్ధ్య పనుల అనంతరం అది సరికొత్త రూపం సంతరించుకుంది. హైడ్రా బృందాల అంకితభావం, సమర్థత పట్ల ప్రజల నుండి విశేష ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.కేవలం బుల్కాపూర్ నాలానే కాదు, నగరంలోని ఇతర ప్రాంతాల పారిశుద్ధ్యంపై కూడా 'హైడ్రా' బృందాలు దృష్టి సారించాయి. ముఖ్యంగా.. బతుకమ్మ కుంట పరిరక్షణకు చేపట్టిన పనులు ఆదర్శనీయంగా నిలిచాయి. సంస్కృతి, పర్యావరణ ప్రాధాన్యత కలిగిన బతుకమ్మ కుంటను శుభ్రపరచడం ద్వారా.. 'హైడ్రా' బృందాలు నగర పౌరుల ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు తమ నిబద్ధతను చాటుకున్నాయి. పండుగలకు ముందు ఈ కుంటలను శుభ్రం చేయడం ద్వారా.. భక్తులకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే కాకుండా.. నగరంలోని జలవనరుల పునరుజ్జీవనానికి దోహదపడుతున్నాయి.నాలాలు, చెరువుల శుభ్రత కేవలం దుర్వాసనను తగ్గించడమే కాకుండా, వర్షాకాలంలో వరద ముంపును నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. చెత్తతో నిండిన నాలాలు నీటి ప్రవాహాన్ని అడ్డుకుని.. చిన్న వర్షాలకే కాలనీలు, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడానికి కారణమవుతాయి. హైడ్రా బృందాల నిరంతర శ్రమ ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నగరవాసులు ఆశిస్తున్నారు. నగర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పౌరులు కూడా తమ వంతు బాధ్యతగా చెత్తను నాలాల్లో పారవేయకుండా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.హైడ్రా – జీహెచ్ ఎంసీ పరస్పర సహకారంతో పని చేస్తే వర్షాకాలం ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడగలమని హైడ్రా –




జీహెచ్ ఎంసీ కమిషనర్లు శ్రీ ఏవీ రంగనాథ్, శ్రీ కర్ణన్ అభిప్రాయ పడ్డారు. సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం క్షేత్ర స్థాయిలో ఎదురౌతున్న సమస్యలు.. వాటి పరిష్కారంలో ఇబ్బందులపై ఇరువురు కమిషనర్లు గురువారం జీహెచ్ ఎంసీ కార్యాలయంలో చర్చించారు. ఇరు శాఖల అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.నాలా నెట్‌వర్కుపైన క్షుణ్ణమైన అవగాహన ఉన్న జీహెచ్ ఎంసీ ఏఈలు, డీఈలు.. ఫీల్డ్‌మీద పనిచేస్తున్న హైడ్రా మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్(ఎంఈటీ)లు, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు(డీఆర్ ఎఫ్) బృందాలకు సహకారం అందించాలని ఇరువురు కమిషనర్లు సూచించారు. హైడ్రా – జీహెచ్ ఎంసీ వేర్వేరు కాదని.. రెండు విభాగాల లక్ష్యం ప్రజలకు ఇబ్బంది లేని మెరుగైన జీవనాన్ని అందించడమే అనేది గ్రహించాలని ఇరు శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వర్షం పడినప్పుడు రహదారులను, నివాస ప్రాంతాలను వరద ముంచెత్తకుండా.. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇరు శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. జలమండలి సహకారం కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# హైదరాబాద్‌లో మరో ఐకానిక్ బ్రిడ్జి.. రూ.430 కోట్లతో.. ఆ ప్రాంతంలో

హైదరాబాద్: హైదరాబాద్‌లో మరో అద్భుతం ఆవిష్కృతం కానుంది! మీరాలం చెరువుపై రూ.430 కోట్లతో సరికొత్త ఐకానిక్ బ్రిడ్జిని నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. 2.5 కిలోమీటర్ల పొడవైన ఈ వంతెన చింతల్‌మెట్ నుండి శాస్త్రిపురం వరకు విస్తరించి, నగర రూపురేఖలను మార్చనుంది. పర్యాటకంగానూ ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఈ బ్రిడ్జి నిర్మాణం.. ఇందుకు ప్రభుత్వం చేయబోయే ఖర్చు వంటి పూర్తి వివరాల కోసం ఇది చదవండి.తెలంగాణంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ప్రపంచ స్థాయి మౌలిక సౌకర్యాలు కల్పించి.. దాన్ని విశ్వనగరంగా నిలిపేందుకు ప్రణాళికలు రచిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందుకోసం వేల కోట్ల రూపాయల ఖర్చుతో అనేక ప్రాజెక్టులు ప్రారంభించింది. ఈ క్రమంలో తాజాగా రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసకుంది. భాగ్యనగరంలో మరో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సుమారు 430 కోట్ల రూపాయల ఖర్చుతో దీన్ని నిర్మించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆ వివరాలు..భాగ్యనగరంలోని చారిత్రక మీరాలం చెరువుపై..



రూ.430 కోట్లతో.. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపింది. మూసీ నది అభివృద్ధి సంస్థ(ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో ఈ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్ర పురపాలకశాఖ గురువారం అనుమతి మంజూరు చేసింది. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎంఆర్‌డీసీఎల్ ఎండీ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు. అలానే బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, టెండరు ప్రక్రియను ఆలస్యం చేయకుండా.. వెంటనే ప్రారంభించాలని తెలిపారు. ఐకానిక్ బ్రిడ్జి నమూనాను.. ముందుగా ఐఐటీ హైదరాబాద్, జేఎన్‌టీయూ, వరంగల్ నిట్ వంటి ప్రముఖ సంస్థలు పరిశీలించి.. నిపుణుల ఆమోదం పొందాక.. నిర్మాణ పనులు ప్రారంభించాలని పురపాలకశాఖ తెలిపింది..ప్రభుత్వం మీరాలం చెరువుపై నిర్మించ తలపెట్టబోయే ఐకానిక్ బ్రిడ్జి పొడవు 2.5 కి.మీ ఉండనుంగా.. వెడల్పు 16.5 మీటర్లు ఉండనుంది. ఈ బ్రిడ్జిని.. చెరువుకు పశ్చిమాన ఉన్న చింతల్‌మెట్, తూర్పున శాస్త్రిపురం నుంచి సాగిపోయే బెంగళూరు నేషనల్ హైవేను కలిపేలా నిర్మించనున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల చింతల్‌మెట్, శాస్త్రిపురం, అత్తాపూర్, కిషన్‌బాగ్, బహదూర్‌పుర ప్రాంతాల్లోని వాహనదారులకు.. అలానే చింతల్‌మెట్ నుంచి బెంగళూరు ఎన్‌హెచ్ ద్వారా ఎయిర్ పోర్ట్‌కి వెళ్లే వారికి ప్రయోజనం కలగనుంది. త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.

# ఏపీలో వారందరికి కొత్తగా పింఛన్‌లు.. నెలకు ఒక్కొక్కరికి రూ.4వేలు ఇస్తారు, రెడీగా ఉండండి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ల పంపిణీలో కీలక మార్పులు చేసింది. అర్హులైన భార్యలకు స్పౌజ్ పెన్షన్ కింద నెలకు రూ.4 వేలు ఇవ్వనుంది. ఆగస్టు 1 నుంచి ఈ పథకం అమల్లోకి రానుంది. అయితే దివ్యాంగుల పెన్షన్లలో అవకతవకలు జరిగాయని గుర్తించి, ప్రభుత్వం తనిఖీలు చేస్తోంది. అనర్హులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. మరిన్ని వివరాలు త్వరలో తెలుస్తాయి. మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రంలో స్పౌజ్ పింఛన్‌లు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పథకం కింద స్పౌజ్ పింఛన్లు అందించబోతున్నట్లు మంత్రి తెలిపారు. ఆగస్టు 1న కొత్తగా 1,09,155 మందికి ఒక్కొక్కరికి నెలకు రూ.4వేల చొప్పున పంపిణీ చేస్తామన్నారు. పింఛన్ తీసుకుంటూ భర్త చనిపోయిన వారి భార్యలకు స్పౌజ్ కేటగిరి కింద పింఛన్ ఇవ్వనుంది. స్పౌజ్ కేటగిరిలో 1, 09, 155 మందికి కొత్తగా పింఛన్ డబ్బుల్ని అందించేందుకు ప్రతి నెలా రూ.43.66 కోట్లు ప్రభుత్వం అదనంగా ఖర్చు చేస్తోందని మంత్రి తెలిపారు.రాష్ట్రంలో పింఛను తీసుకుంటూ భర్త చనిపోతే.. ఆయన భార్యకు మరుసటి నెల నుంచే స్పౌజ్ కేటగిరిలో పింఛన్ అందించాలని నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2023 డిసెంబర్ 1 నుంచి 2024 అక్టోబర్ 31 మధ్య స్పౌజ్ పింఛన్ కోసం భర్త చనిపోయిన భార్యలకు పింఛన్ ఇచ్చేందుకు ప్రభుత్వం దరఖాస్తులు తీసుకుంది. అనంతరం అర్హులైన వాళ్లు అవసరమైన పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు.. భర్త పింఛన్ ఐడీ, మరణ ధ్రువపత్రం ఇవ్వడంతో వాళ్లను అర్హుల జాబితాలో చేర్చారు. జూన్ 12న (రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా) పింఛన్లు ఇవ్వాలనుకున్నా వాయిదా పడింది. జులై మొదటి వారంలో పింఛన్లు ఇస్తామని చెప్పినా మళ్ళీ వాయిదా వేశారు. ఆగస్టు 1న స్పౌజ్ కేటగిరిలో నెలకు రూ.4వేలు డబ్బుల్ని అందజేయనున్నారు.మరోవైపు ఏపీ ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్లకు సంబంధించి తనిఖీలు చేపట్టిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో భారీగా అవకతవకలు జరిగాయని.. అనర్హులు లక్ష మందికి పైగా పింఛన్లు పొందుతున్నారని గుర్తించారట. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే మొత్తం 7.86 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు.. వీరిలో కొందరు నెలకు రూ.6 వేల చొప్పున పింఛను అందుకుంటున్నారు. వీరిలో చాలా మందికి ఎలాంటి సమస్య లేకపోయినా సరే సమస్య ఉన్నట్లుగా సర్టిఫికెట్లు తీసుకున్నారని ఆరోపణలు వచ్చాయి.మానసిక సమస్యలు ఉన్నాయని, వినికిడి లోపం ఉందంటూ తప్పుడు ధ్రువపత్రాలు పొందారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఏపీ ప్రభుత్వం



తనిఖీలు చేపట్టింది.. వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇలా పరీక్షల కోసం వచ్చిన వారిలో కూడా ఎక్కువ మంది అనర్హులుగా ఉన్నట్లు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో దివ్యాంగుల కోటాలో రూ.6 వేలు, రూ.10వేలు, రూ.15 వేల చొప్పున పింఛన్లు పొందిన వారిలో చాలా మంది అనర్హులున్నారని తేల్చారట. త్వరలోనే ఈ అనర్హుల జాబితాపై క్లారిటీ వస్తుందని.. వీరికి పింఛన్‌లు రద్దు చేయడం ఖాయమనే చర్చ జరుగుతోంది. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం అనర్హులపై వేటు తప్పదంటూనే.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ అందిస్తామని చెబుతోంది.

# జగన్‌పై గులకరాయి దాడి కేసు నిందితుడు సతీష్ మిస్సింగ్.. ఆ యువతి గురించి పోలీసుల ఆరా!

అమరావతి : విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లో వైఎస్ జగన్‌పై దాడి కేసులో నిందితుడిగా ఉన్న వేముల సతీష్‌కుమార్ అదృశ్యం కలకలం రేపుతోంది. ఈ నెల 18 నుంచి సతీష్ కనిపించకుండా పోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. సతీష్ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు, రాజకీయ కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. సతీష్ గతంలో తనను ఈ కేసులో అన్యాయంగా ఇరికించారని ఆరోపించిన విషయం తెలిసిందే.2024 ఎన్నికల ప్రచారం సమయంలో.. విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లో వైఎస్ జగన్‌పై గులకరాయితో దాడి చేసిన కేసులో నిందితుడిగా ఉన్న వేముల సతీష్‌కుమార్ మాయం కావడం కలకలం రేపింది. అజిత్‌సింగ్‌నగర్‌లోని వడ్డెర కాలనీలో తల్లిదండ్రులు దుర్గారావు, వెంకట రమణలతో సతీష్‌కుమార్ నివాసం ఉంటున్నాడు. రోజువారీ కూలిపనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. సతీష్‌కుమార్ ఈ నెల 17 రాత్రి తల్లిదండ్రులతో కలిసి ఇంట్లోనే నిద్రించాడు. అయితే ఆ మరుసటి రోజు (జులై 18న) ఉదయం 6 గంటలకు తల్లిదండ్రులు నిద్రలేచి చూసేసరికి సతీష్ కనిపించలేదు.సతీష్ కుమార్ కోసం తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికారు.. బంధువుల ఇళ్లకు వెళ్లాడేమోనని ఆరా తీశారు. సతీష్ ఆచూకీ లభించకపోవడంతో.. ఈ నెల 20న రాత్రి తల్లిదండ్రులు



అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. సతీష్ కీలకమైన కేసులో నిందితుడిగా ఉండటంతో పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. పోలీసులు సతీష్‌తో ఉండే ఇద్దరు స్నేహితుల్ని ప్రశ్నించారు. ప్రాథమిక దర్యాప్తులో ప్రేమ వ్యవహారం కారణంగానే సతీష్ ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. తన ప్రేమ విషయంలో తల్లి మందలించడంతో వెళ్లిపోయినట్లు సమాచారం.. తల్లి కూడా నిజమేనని ఒప్పుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు సతీష్ ప్రేమించిన యువతి వివరాలు సేకరించే పనిలో ఉన్నారు.సతీష్ దగ్గర మొబైల్ లేకపోవడంతో ఆచూకీ గుర్తించడం కష్టంగా మారింది అంటున్నారు. అందుకే అతడు ప్రేమించిన యువతి వివరాలు తెలుసుకునే పనిలో ఉన్నారు. అంతేకాదు సతీష్ కుమార్ అదృశ్యం వెనుక రాజకీయ కారణం ఏమైనా ఉందా అనే కోణంలో కూడా ఆరా తీస్తున్నారు. సతీష్ కుమార్ ఆచూకీ త్వరలోనే లభిస్తుందంటున్నారు అధికారులు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్ జగన్ విజయవాడ అజిత్‌సింగ్ నగర్ ప్రచారానికి వచ్చారు.. ఆ సమయంలో వైఎస్ జగన్‌పై రాయితో దాడి జరిగింది. ఈ కేసులో వేముల సతీష్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.. అయితే సతీష్ మాత్రం అన్యాయం తనను ఈ కేసులో ఇరికించారన్నారు.. ఆ తర్వాత సతీష్‌కు బెయిల్ రావడంతో జైలు నుంచి విడుదలయ్యాడు. నేరం చేసినట్లు ఒప్పుకోవాలని పోలీసులు తనపై ఒత్తిడి చేశారని ఆరోపించాడు. జగన్‌పై రాయి ఎవరు విసిరారో తనకు తెలియదని.. తనకు ఆ ఘటనతో సంబంధం లేదని చెప్పినా పోలీసులు వినలేదన్నారు. అనవసరంగా తనను ఈ కేసులో బలి చేశారన్నారు. ఈ కేసు అప్పట్లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే.

# ఏపీ ప్రజలకు అదిరిపోయే గుడ్ న్యూస్.. తళతళ మెరిసిపోనున్న రోడ్లు..!



అమరావతి :రాష్ట్రంలోని 2వేల కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.1,000 కోట్లతో కొత్తగా నిర్మించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి అంచనాలు, టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. మరో రూ.500 కోట్లతో రాష్ట్రంలో దెబ్బతిన్న మిగిలిన రహదారుల మరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని.. వీలున్నంత త్వరగా వీటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం.. రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రహదారుల నిర్మాణం, మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో అధ్వాన్నంగా తయారయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు.రాష్ట్రంలో ఇంకా ఎన్ని రోడ్లు మరమ్మతులు చేయాలి..? ఏవి కొత్తగా నిర్మించాలి..? అనేదానిపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సంప్రదాయ విధానంలో రోడ్లు నిర్మించడం వల్ల ఆర్థికంగా భారం కావడంతో పాటు, నాణ్యత విషయంలోనూ అనుకున్నంత స్థాయిలో లేవని.. అందుకే రహదారుల నిర్మాణంలో అత్యాధునిక విధానాలను అనుసరించాలని సూచించారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో 20,000 కి.మీ. మేర రహదారులను గుంతలు లేకుండా మరమ్మతులు పూర్తి చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర రహదారులు**

"జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులు ఉండాలి. ప్రతీ రహదారి నిర్దేశిత ప్రమాణాలతో నిర్మించాలి. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఏ రోడ్డు ఏ కాంట్రాక్టర్ నిర్మించారు. ఎవరు మెయింటైన్ చేస్తున్నారు.. అనే వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలి. ప్రతీ 50 కి.మీ. చొప్పున అన్ని రహదారులపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రహదారుల్లో మరమ్మత్తుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించి.. వర్షాకాలంలో రోడ్లు పాడవ్వకుండా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలి" అని చంద్రబాబు అన్నారు.

**పీపీపీ విధానంలో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు**

12,653 కి.మీ పొడవున రాష్ట్ర హైవేలు ఉండగా.. ఇందులో 20 కి.మీ. కన్నా పొడవైన రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. 20 కి.మీ. కన్నా పొడవైన రాష్ట్ర హైవేలు మొత్తం 260 వరకు ఉన్నాయి. అంటే 10,200 కి.మీ పొడవైన రాష్ట్ర హైవేలను పీపీపీ విధానంలో చేపట్టేందుకు వీలుంది. వీటిలో అత్యధిక రద్దీ ఉన్న 1,332 కి.మీ పొడవైన 18 రహదారులను ఫేజ్1 ఏ కింద.. 40 కి.మీ. కన్నా ఎక్కువ పొడవున్న 67 రహదారులు మొత్తం 3,854 కి.మీ రోడ్లను ఫేజ్ 1 బీ కింద.. అలాగే 20 నుంచి 40 కి.మీ. మధ్య ఉన్న 175 రహదారులు మొత్తం 5,039 కి.మీ. ఫేజ్ 2 కింద.. అదనంగా 115 కి.మీ పొడవున్న యలమంచిలి-గాజువాక, గాజులమండ్యం-శ్రీసిటీ(సెజ్) రోడ్లు కూడా పీపీపీ విధానంలో నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. దీనిపై మరింత అధ్యయనం చేసి తుది నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

# కాబోయే తల్లులకు సూపర్ గుడ్‌న్యూస్.. బిగ్ అప్‌డేట్ ఇదిగో..



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో జనాభా పెంపు ఇప్పుడు ప్రభుత్వమే లక్ష్యంగా పెట్టుకుంది. పిల్లలు ఎందుకు కనలేరన్న చర్చలు ఏపీ రాజధానిలో మొదలయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటల్లో చెప్పాలంటే %-% "ఇంకా ఎక్కువ మంది పిల్లలు కనేవాళ్లే నిజమైన దేశభక్తులు." ఆ మాటలకి ఇప్పుడు సర్కారు దారులు వేసే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటి నుంచి ముగ్గురు లేదా అంతకన్నా ఎక్కువ మంది పిల్లలు కనేవారికి పలు రకాల ప్రయోజనాలు ఇవ్వాలనే పాలసీని రాష్ట్రం సిద్ధం చేస్తోంది. మొదటిగా - మూడో బిడ్డ పుట్టిన తల్లికి నగదు ప్రోత్సాహం ఇవ్వాలని చూస్తున్నారు. నాలుగో బిడ్డ పుడితే కూడా ఆస్తి పన్ను మినహాయింపు లాంటి అనేక ప్రోత్సాహకాలను కొనసాగించాలనేది యోచన.కొంతమందికి పిల్లలు పుట్టడంలో సమస్యలు ఉంటాయి. అలాంటి కుటుంబాల కోసం ప్రభుత్వమే ముందుకొస్తోంది. పిల్లలు పుట్టేలా చేసే ఐవీఎఫ్ చికిత్స చాలా ఖరీదైనది. ఒక్కసారి చికిత్సకు దాదాపు తొంభై వేల రూపాయలు ఖర్చవుతుంది. ఈ ఖర్చులో కనీసం కొంత భాగాన్ని ప్రభుత్వమే భరించాలన్నది ముసాయిదాలో ఉంది. ఇది ఎంతోమందికి ఉపయోగపడే నిర్ణయం. పిల్లల్ని చూసుకునే బాధ్యత తల్లిదండ్రులదే. కానీ ఉద్యోగం చేస్తున్న తల్లులైతే పరిస్థితి మరింత కష్టంగా మారుతుంది. అందుకే వారికి 'వర్క్ ఫ్రమ్ హోం' సౌకర్యం ఇవ్వాలని, మాతృత్వ సెలవును ఆరు నెలల నుంచి ఏడాదికి పెంచాలని ప్రభుత్వం చూస్తోంది. ప్రైవేట్ ఉద్యోగాల్లో ఉన్నవాళ్లకూ ఇదే వర్తించాలన్నదే లక్ష్యం.

**పిల్లల సంరక్షణకు 'క్రెచ్‌లు' - ఉద్యోగమే అవకాశంగా..**

ఉద్యోగం చేస్తూ పిల్లల్ని చూసుకోవడం చాలామందికి కష్టంగా మారుతోంది. అందుకే ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, ప్రైవేట్ సంస్థల్లోనూ పిల్లల సంరక్షణ కోసం చిన్న చిన్న కేంద్రాలు అంటే క్రెచ్‌లు ఏర్పాటు చేయాలన్న యోచన ఉంది. వాటిలో పనిచేసేవారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చూస్తోంది. ఇప్పుడు ప్రతి కుటుంబం ఒకరు లేదా ఇద్దరితోనే ఆగిపోతోంది. అంతకంటే ఎక్కువమంది పిల్లలు కనడమే కాదు, ఆలోచించడం లేదు. అందుకే రాష్ట్రంలో జనాభా పెరగడం కాదు, తగ్గిపోతున్నది. జనాభా పెరగకపోతే కొన్నేళ్లలో వృద్ధులే ఎక్కువైపోతారు. పని చేసే వయస్సున్న వారు తక్కువవుతారు. అప్పటికి ముందు ఆ సమస్యను ఎదుర్కోవాలనే ఉద్దేశంతోనే ఈ పాలసీ.

**పిల్లలే భవిష్యత్తు - ప్రభుత్వం సంకల్పం..**

పిల్లల సంఖ్య పెరిగేలా చేయడమే ఈ పాలసీ ఉద్దేశ్యం. మూడో బిడ్డకు తలొగ్గేలా కాకుండా, గౌరవంతో మద్దతిచ్చేలా పాలసీ ఉండాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ఆ మేరకు కుటుంబ పోషణకు అవసరమైన మద్దతు ఇచ్చే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం బలంగా చేస్తుంది. అందుకోసమే ఇప్పుడు జనాభా నిర్వహణ డ్రాఫ్ట్ పాలసీని తయారు చేస్తుంది. అందులో ఈ అంశాలన్నింటినీ ప్రస్తావిస్తోంది. పిల్లలు అధికమైతే చదివించడం ఎలా? వారిని పెంచడం ఎలా.? వారిని పోషించడం ఎలా? అన్నది ప్రధానంగా అనేకమంది తల్లులు వ్యక్తం చేస్తున్న ఆవేదన. దానికి సొల్యూషన్‌గా పాలసీలో పరిష్కారం మార్గాన్ని చూపనుంది ప్రభుత్వం. అదే సమయంలో వర్కింగ్ ఉమెన్‌కి కావచ్చు, మిగతా పనిచేసే మహిళలకి ఇవ్వాల్సిన ప్రోత్సాహకాల పట్ల కూడా నిశితంగా పాలసీలో పేర్కొంటుంది ప్రభుత్వం. కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఆకర్షితులయ్యేలా, అర్థం చేసుకునేలా ఈ పాలసీ ఉండబోతుందన్నది ప్రభుత్వం చెప్తున్న మాట.

# ఆరోగ్యం కోసం ఎవరైనా నడవాల్సిందే..

## చినవెంకన్న ఆలయంలో గజలక్ష్మి మార్నింగ్ వాక్.. దాని వయ్యారం చూడాల్సిందే..

అమరావతి :రోజుకు ఏడువేల అడుగులు నడిస్తే మనిషి ఆయుఃప్రమాణం పెరుగుతుందని చెబుతున్నారు. కుర్చీలకే పరిమితమయ్యే ఉద్యోగాల వల్ల వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవటం వల్ల ఊబకాయం, షుగర్ లతో పాటు పలు అనారోగ్య సమస్యలను మనిషి ఎదుర్కొంటున్నాడు. వీటి నుంచి బయటపడేందుకు ఉదయం, సాయంత్రం నడక అలవాటు చేసుకోవటం, యోగా లేదంటే ఇటీవల జిమ్ లకు ఎక్కువమంది వెళుతున్నారు. ఇక మనుషుల్లా జంతువులు , పక్షులకు అనారోగ్య సమస్యలు వస్తాయి. అవి తమ ఆహారం కోసం నిరంతరం తిరుగుతూ ఉంటాయి కనుక వాటి శరీరానికి ఆ శ్రమ సరిపోతుంది. ఐతే జూల్లో నివసించే జంతువులకో లేదా ఆలయాల్లో ఉండేవి, ఇళ్లలో పెంచుకునే జంతువుల పరిస్థి ఏంటి. ఖచ్చితంగా వాటికి నడక చాలా అవసరం అని చెబుతున్నారు.ఈ క్రమంలోనే ద్వారకా తిరుమల చినవెంకన్న ఆలయంలో గజలక్ష్మిని ను అక్కడి మావటీలు రోజుకు 5 కిలోమీటర్లు వాకింగ్ కి తీసుకు వెళుతున్నారు. ఇప్పటువరకు ఈ గజలక్ష్మి కొండపైన ఉండేది. అన్నదానం, శివాలయానికి వెళ్లే భక్తులు, పిల్లలు అక్కడ ఆగి గజలక్ష్మిని చూస్తారు. కొందరు తమ వద్ద వున్న అరటి పండ్లు , ఫలహారాలు పెట్టి ఆశీర్వాదం తీసుకుంటారు. ఉత్సవాలు, సేవల సమయం మినహా మిగతా సమయం మొత్తం గజలక్ష్మి షెడ్ కే పరిమితం అవుతుంది.ఈ నేపథ్యంలో ఆలయ



అధికారులు వైద్యుల సూచనల మేరకు గజలక్ష్మిని వాకింగ్ చేయించాలని నిర్ణయించారు. ఈ మేరకు మావటీలు నిత్యం చినవెంకన్న కొలువైన కొండ ప్రాంతాల్లో ఏనుగుకు నడక అలవాటు చేశారు. గజలక్ష్మి వీధుల్లోకి వచ్చి వయ్యారంగా వాకింగ్ చేస్తుండడంతో భక్తులు సైతం ఆసక్తికరంగా దాన్ని చూస్తున్నారు. కాగా ఆలయంలో ఈ ఏనుగు గత 25 ఏళ్లుగా స్వామి వారి సేవలో తరిస్తుంది. భక్తులను ఆశీర్వదిస్తుంది.

# హీరో దర్శన్‌కు బెయిల్.. హైకోర్టు తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం..

న్యూఢిల్లీ : మర్డర్ కేసులో నటుడు దర్శన్‌కు కర్నాటక హైకోర్టు బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు మరోసారి తీవ్రంగా తప్పుపట్టింది. దర్శన్‌కు బెయిల్ ఇవ్వడం న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేయడమే అని స్పష్టం చేసింది. రేణుకస్వామి హత్య కేసులో నిందితుడిగా ఉన్న దర్శన్ బెయిల్ పై బయట ఉన్న సంగతి తెలిసిందే.కన్నడ నటుడు దర్శన్‌కు బెయిల్ వ్యవహారంపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దర్శన్ అని రూల్స్ ఉల్లంఘించి బెయిల్ మంజూరు చేశారని కర్నాటక హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు తప్పుపట్టింది. తన అభిమాని రేణుకస్వామి హత్య కేసులో దర్శన్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. దర్శన్‌కు బెయిల్ ఇవ్వడం న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. నిందితులకు బెయిల్ ఇవ్వడంపై పలు ప్రశ్నలు లేవనెత్తింది. ఈ కేసులో దర్శన్‌తో పాటు పవిత్రా గౌడ కూడా నిందితురాలిగా ఉన్నారు. ఈ వారంలోనే హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించడం ఇది రెండోసారి. హైకోర్టు తన పరిధిని సక్రమంగా వినియోగించకలేకపోయిందని పేర్కొంది. గతేడాది జూన్‌లో యూట్యూబర్ రేణుకాస్వామిని కిడ్నాప్ చేసి, చిత్రహింసలు పెట్టి దారుణంగా హత్య చేశారు. ఈ కేసులో దర్శన్‌తో పాటు అతడి ప్రియురాలు, నటి పవిత్రా గౌడ నిందితులుగా ఉన్నారు. ఆమెను వేధింపులకు గురిచేశాడనే ఆరోఫణలతో రేణుకా స్వామిని కిడ్నాప్ చేసి చంపేశాడు.నటుడు దర్శన్ తూగదీప, నటి పవిత్రా గౌడలకు కర్ణాటక హైకోర్టు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ) జస్టిస్ జే.బి. పార్డీవాలా, జస్టిస్ ఆర్. మాధవన్‌ల ధర్మాసనం విచారణ చేప్టింది. నిందితురాలు పవిత్ర గౌడ తరపున లాయర్ వాదనలు వినిపిస్తుండగా.. "దోషిగా మేము నిర్ధారించం కానీ హైకోర్టు చేసిన తప్పు మేము చేయం' అంటూ తీవ్ర వ్యాఖ్యలు



చేసింది. హత్య కేసులో 'అరెస్ట్ చేయడానికి కారణాలు పేర్కొన లేదు అనే వాదనలను హైకోర్టు ఎలా నమ్ముతుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ట్రయల్ కోర్టు జడ్జి పొరపాటు చేశాడంటే సరే అనుకోవచ్చని , కానీ హైకోర్టు న్యాయమూర్తి అయితే ఎలా తప్పు చేస్తారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కాగా, రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్, పవిత్రా గౌడ మరో 12 మంది నిందితులుగా ఉన్నారు. వీరిలోని దర్శన్, పవిత్ర గౌడ ప్రధాన నిందితులనే ఆరోపణలు ఇలా ఉన్నాయి: పవిత్ర గౌడకు రేణుకాస్వామి అభ్యంతర మెసేజ్‌లు పంపడంతో దర్శన్ తన అనుచరులతో కలిసి అతడిని కిడ్నాప్ చేసి హత్య చేయించినట్టు అభియోగాలు నమోదయ్యాయి.సుప్రీంకోర్టు ఇప్పుడు ప్రభుత్వ న్యాయవాదులు, దర్శన్ న్యాయవాదులు, పవిత్ర గౌడ న్యాయవా దుల వాదనలను విన్నది. ఆ తర్వాత కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. 10 రోజుల తర్వాత తీర్పు ఇస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. కోర్టు అభిప్రాయం ఇప్పుడు చాలా చర్చకు దారితీసింది.

# అంగన్వాడీ సెంటర్‌కి వచ్చిన వ్యక్తి.. బుడ్డోడు పెట్టిన కండిషన్‌కు షాక్..

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. తన విధుల్లో భాగంగా నూతనకల్ మండలం గుండ్లసింగారంలో కస్తూర్బా



పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. సమీపంలోనీ అంగన్వాడీ కేంద్రం ఉండడంతో అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు తమ ఆటల్లో మునిగిపోయారు. వారంతా 2010 నుంచి 2024 మధ్య పుట్టిన జెన్ ఆల్ఫా తరంకు చెందిన ఐదేళ్లలోపు వారే. క్లాసులోకి అడుగుపెట్టిన వెంటనే కలెక్టర్‌కు చిన్నారులంతా తమ చిన్ని గొంతులతో గుడ్ మార్నింగ్ సార్.. అని పలకరించారు.దీంతో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కూడా గుడ్ జెన్ మార్నింగ్ చెప్పారు. కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలోని వివిధ బొమ్మలను చూపిస్తూ.. వాటి పేర్లు అడుగుతుంటే.. పిల్లలంతా హుషారుగా సమాధానాలిచ్చారు. ఆ తర్వాత కలెక్టర్ ఒక్కొక్కరి పేరు అడుగుతుంటే.. ఆ చిన్నారులు చెబుతూ వచ్చారు. కానీ ఓ బుడ్డోడు మాత్రం.. తన పేరు చెప్పేందుకు కలెక్టర్‌కు ఓ కండిషన్ పెట్టాడు. ఆ కండిషన్ విని కలెక్టర్ షాక్ అయ్యాడు. తనను ఎత్తుకుంటేనే పేరు చెబుతానంటూ కండిషన్ పెట్టాడు. దీంతో తనను ఇంప్రెస్ చేసిన బుడ్డోడిని కలెక్టర్ ఎత్తుకున్నాడు. బాగా చదువుకోవాలని కలెక్టర్ చిన్నారులకు చెప్పారు. అంగన్వాడి కేంద్రం నుంచి వెళ్తున్న జిల్లా కలెక్టర్‌కు చిన్నారులంతా బయటకు వచ్చి టాటా చెప్పారు.

# ప్రధానిగా నరేంద్ర మోదీ అరుదైన రికార్డ్.. ఇందిరా గాంధీని అధిగమించి!

న్యూఢిల్లీ : భారత రాజకీయాల్లో ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన ఘనత సాధించారు. చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. జూలై 25, 2025 నాటికి ఎక్కువ కాలం భారత ప్రధానిగా ( 4,078 రోజులు) పనిచేసిన రెండో వ్యక్తిగా ఆయన నిలిచారు. గతంలో 1964 నుంచి 1977 మధ్య నిరంతరాయంగా దేశాన్ని అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా దివంగత ఇందిరా గాంధీ పేరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన తొలి వ్యక్తిగా దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నిలవగా, ఆయన తర్వాత ప్రస్తుతం ప్రధాని మోదీ రెండో స్థానంలో నిలిచారు.స్వతంత్ర భారతదేశంలో జన్మించిన తొలి ప్రధానమంత్రి అయిన 74 ఏళ్ల మోదీ, గత ఏడాది జూన్‌లో వరుసగా మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మే 26, 2014న తొలిసారి అత్యున్నత పదవిలోకి అడుగుపెట్టిన భారతీయ జనతా పార్టీ (బిజెపి) నాయకుడు, కాంగ్రెసేతర పార్టీ నుండి ఎక్కువ కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన వ్యక్తి కూడా నరేంద్ర మోదీ నిలిచారు.



**ఇందిరా గాంధీని అధిగమించిన ప్రధాని మోదీ!**

జూలై 25న శుక్రవారంతో ప్రధాని మోడీ వరుసగా మూడు పర్యాయాలు 4,078 రోజుల పదవి కాలాన్ని పూర్తి చేసుకున్నారు. దీంతో ఆయన భారతదేశంలో వరుసగా అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచారు. జనవరి 24, 1966 నుండి మార్చి 24, 1977 వరకు వరుసగా 4,077 రోజులు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీని అధిగమించి ప్రధాని మోదీ రెండో స్థానంలోకి వచ్చారు.

**అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన తొలి వ్యక్తిగా నెహ్రూ!**

ఇందిరా గాంధీ జనవరి 14, 1980 నుండి అక్టోబర్ 31, 1984న ఆమె హత్యకు గురయ్యే వరకు ప్రధానమంత్రిగా కూడా పనిచేశారు. ఆమె తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ ఆగస్టు 15, 1947 నుండి మే 27, 1964 వరకు 16 సంవత్సరాల 286 రోజులు ప్రధానిగా పనిచేసి, భారతదేశానికి అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా నిలిచారు.

**వరుసగా 3సార్లు ప్రధాని అయిన కాంగ్రెసేతర నేత!**

ప్రధానమంత్రి కాకముందు, 2001 నుండి 2014 వరకు అత్యధిక కాలం గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కూడా ప్రధాని మోదీ పనిచేశారు. ఆ తర్వాత దేశానికి ప్రధాని అయ్యారు. అయితే ప్రధానమంత్రిగా రెండు పదవీకాలాలను పూర్తి చేసుకొని వరకుసగా మూడోసారి కూడా ప్రధానిగా ఎన్నికైన మొదటి ఏకైక కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా కూడా నరేంద్ర మోదీ నిలిచారు. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా మెజారిటీ సాధించిన మొదటి కాంగ్రెసేతర నాయకుడు కూడా నరేంద్ర మోదీనే!

**2014 నుంచి వరుసగా 3 సార్లు అధికారంలోకి బీజేపీ**

తొలిసారిగా 2014లో 272 సీట్లతో భారీ మెజారిటీతో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. అప్పుడు మోదీ బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉన్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో 543 లోక్‌సభ స్థానాల్లో 303 గెలుచుకుని బీజేపీ తన సంఖ్యను మరింత మెరుగుపరుచుకుంది. అయితే 2024లో జరిగిన ఎన్నిల్లో బిజెపీ సగం స్థానాలను కోల్పోయినప్పటికీ %చీణాూ% భాగస్వాముల మద్దతుతో వరుసగా మూడవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది దీంతో నరేంద్ర మోదీ మరోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

# 'Aadhaar, voter, ration cards considered only for identification': EC justifies SIR in Bihar




The Election Commission of India has justified its ongoing Special Intensive Revision (SIR) of electoral rolls in Bihar saying it adds to the purity of the election by "weeding out ineligible persons" from the electoral rolls.The affidavit filed by the poll panel in a plea challenging the June 24 order directing SIR of electoral roll pan-India starting from Bihar, said despite legal concerns Aadhaar, voter card and ration card were already being considered by the commission for the limited purpose of identity during the SIR-2025 exercise."The SIR exercise adds to the purity of elections by weeding out ineligible persons from the electoral roll. The entitlement to vote flows from Article 326 read with Sections 16 and 19 of the RP Act 1950 and Section 62 of the RP Act 1951 which contains certain qualifications with respect to citizenship, age, and ordinary residency. An ineligible person has no right to vote, and thus, cannot claim a violation of Articles 19 and 21 in this regard," the ECI said in a detailed affidavit.It referred to the July 17 order of the top court asking the ECI to consider Aadhaar, voter IDs and ration cards for the purpose of SIR-2025."In addition to the legal concerns already articulated hereinabove, these documents are, in fact, already being considered by the Commission for the limited purpose of identity, during the SIR process," it said.The ECI continued, "A bare perusal of the enumeration form issued under the SIR Order reveals that the Aadhaar number may be voluntarily furnished by a person furnishing the enumeration form. Such information is utilised for the purpose of identification, in accordance with Section 23(4) of the Representation of the People Act, 1950, and Section 9 of the Aadhaar (Targeted Delivery of Financial and Other Subsidies, Benefits and Services) Act, 2016."Section 23(4) of the Representation of the People Act, 1950 stipulates the "electoral registration officer may for the purpose of establishing the identity of any person require that such person may furnish the Aadhaar number given by the Unique Identification Authority of India as per the provisions of the Aadhaar (Targeted Delivery of Financial and Other Subsidies, Benefits and Services) Act, 2016".On the other hand, Section 9 of the 2016 Act says Aadhaar number is not evidence of citizenship or domicile, etc.The ECI affidavit said each and every existing elector has the same opportunity to provide all documents including proof of eligibility to the booth level officer (BLO) at their place of residence."No elector is put through any hardship in comparison to the persons mentioned above. The same methodology has been utilised for all past SIRs as well. Moreover, the BLOs, BLAs (booth level agents), and volunteers are actively facilitating the obtaining of eligibility documents for all genuine electors who require assistance…," it said.The poll panel said as on July 18, of the 7,89,69,844 existing electors in Bihar, enumeration forms from 7,11,72,660 electors, constituting 90.12 per cent, had already been collected."Accounting for deceased individuals, permanently shifted electors, and those enrolled in more than one place, the Form collection phase of the SIR has effectively covered 94.68 per cent of the nearly 7.9 crore-strong electorate in Bihar. The electorate who are untraceable despite multiple visits by the BLOs constitute a mere 0.01 percent of the total electors. As on July 18, 2025, only 5.2 percent electors remain to submit their filled EFs before the July 25 deadline," it said.The poll panel assured of making "all possible efforts" to include all those eligible in the electoral roll and as a special effort, political parties were given the list of electors, whose enumeration forms had not been received, in order to trace them and get their enumeration forms through their BLAs.NGO Association of Democratic Reforms and other petitioners, including leaders of various political parties and members of civil society, argued that the June 24 orders violates fundamental rights of citizens.The ECI refuted the claims saying no discrimination could be alleged."So far as Articles 14 and 325 are concerned, there is no violation as no person is being discriminated against on the basis of race, caste, religion, or sex, nor is there unequal treatment given to persons otherwise equal and seeking to be enrolled," it said.Further, the poll panel said persons who featured in the 2003 electoral roll had already undergone scrutiny through the previous intensive revision and remained electors since then.As a result, it said, they did not constitute the same class of persons whose names feature in the electoral roll of January 2025."Thus, no claim of violation of Article 14 can be made," it said.The poll panel said any person unable to submit an eligibility document by July 26, could do it in the claims and objections period and there was no discriminatory treatment meted out to ordinary voters as compared to the distinguished persons such as members of judiciary and public representatives as their documents were being collected from home.On July 10, the top court asked the ECI to consider Aadhaar, voter ID and ration cards as valid documents during its ongoing SIR of electoral rolls in Bihar, set to go to polls later this year.

# Day of 'surprise' events capped by Dhankhar's abrupt resignation

Jagdeep Dhankhar's decision to resign as Vice President on Monday night has triggered a firestorm of speculation on whether there was more to it than "to prioritise health care", as his sudden move had capped a day of events in Rajya Sabha on his watch which took the government by surprise and put it in a damage-control mode.The usual effusive praise that is showered on an occupant of a high office on his departure was missing from the ruling alliance's side, an indication that the government was probably happy to see him go. It was the Opposition, which had signed a notice to impeach him last year for his alleged biases, that had nice words for him.Dhankhar had informed the House on Monday that he had received a notice for a motion to remove Justice Yashwant Varma, who is embroiled in a suspected corruption case, from 63 opposition MPs. The Vice President is ex-officio chairman of the Rajya Sabha.That the notice went against the government's plan to marshal a bipartisan motion for Justice Varma's removal in the Lok Sabha and not in the Upper House was made more embarrassing for the ruling alliance by the fact that it was an entirely opposition-sponsored exercise.Senior government ministers swung into action by getting many Rajya Sabha MPs of the BJP and its allies to put their signatures on a document which some members said was for a similar notice to ensure that opposition members alone were not behind the exercise in the Upper House.Many other signatories kept mum, while a few stated that they were not aware of the details as they signed a paper that did not carry details of the matter, drawing the conjecture that it was related to Dhankhar. A couple of senior leaders, however, insisted that it was all aimed at ensuring that National Democratic Alliance MPs were also part of the notice for Varma's removal.Another development that suggested the government's unhappiness with Dhankhar was the absence of the Leader of House in Rajya Sabha, J P Nadda, and Parliamentary Affairs Minister Kiren Rijiju from the meeting of the Business Advisory Committee, which includes members of different parties and decides on the House agenda, at 4.30 PM on Monday.The meeting, which was chaired by Dhankhar, was held as an earlier meeting, which Nadda and Rijiju had attended, could not arrive at a decision on the House's final agenda.Congress leader and Rajya Sabha MP Jairam Ramesh speculated in a post on X that something serious clearly occurred between 1 PM and 4.30 PM, which prompted Nadda and Rijiju to skip the BAC "deliberately". This naturally did not go well with Dhankhar, he claimed. Nadda told reporters that both of them were busy in official work and had informed the Rajya Sabha Chairman's office about it.A few BJP members were also critical of Dhankhar's



decision to allow the Leader of Opposition in Rajya Sabha, Mallikarjun Kharge, to launch a sharp attack on the government over Operation Sindoor during the Zero Hour when the ruling alliance had already expressed its willingness for a discussion on the issue.At 9.25 PM on Monday, Dhankhar (74) announced his resignation "to prioritise health care and abide by medical advice".Barring Prime Minister Narendra Modi, who put out a brief post, most of the leading government figures refrained from offering any comment.Modi said on X, "Shri Jagdeep Dhankhar Ji has got many opportunities to serve our country in various capacities, including as the Vice President of India. Wishing him good health."Opposition MP Kapil Sibal, long a bitter critic of Dhankhar, lauded him as a nationalist and patriot.He wanted the opposition and the government to work together to enhance India's standing in the world, the senior lawyer said.Many leaders are of the view that the ties between Dhankhar and the government might have got strained over a period of time, but there is little clarity on the reasons for these differences.

# India-UK FTA to boost exports of traditional textile, other products

Bhagalpur silk, Pashmina shawls, Kolhapuri chappal, and Thanjavur dolls will now prominently appear on shelves in malls and shops across Britain, as the India-UK free trade agreement will provide duty concessions to a host of traditional products manufactured here.Other such goods, which will benefit from the pact, include Baluchari sarees (West Bengal), Bandhini (Gujarati tie-dye textile art), Kanchipuram sarees, and Tiruppur knitwear."Bhagalpur silk (Bihar) is known for its lustrous texture and exquisite craftsmanship. This niche product will find a thriving market in the UK through the India-UK FTA, enhancing export opportunities and immensely benefiting the local artisans of Bihar," an official said.In the agri sector, items like makhana, shahi litchi, araku coffee, and Kashmiri saffron will gain greater access to the UK market."With duty elimination, Araku Coffee will have a larger market in the UK, boosting



exports of this organic, high-altitude coffee and supporting local farmers and communities in the region," the official said.Similarly, Indian toys, such as Natugram dolls (West Bengal), Sikki grass craft (Bihar), Thanjavur dolls (Tamil Nadu), and Channapatna toys and dolls (Karnataka), will get a major export boost.Footwear like Vellore chappals (Tamil Nadu), Shantiniketan leather (West Bengal), and Kolhapuri footwear (Maharashtra) will gain easier access to the UK market, enhancing demand for these traditional footwear."Kolhapuri footwear, with its GI (Geographical Indication) tag, will see greater demand in the UK, boosting the export of traditional handcrafted shoes and supporting local artisans while promoting Maharasht ra's rich craft heritage," the official added.Further, greater marker access will be enjoyed by Morbi ceramics (Gujarat), Bulandshahr's Khurja pottery, and Kashmir's premium willow bats (J&K) in Britain.The pact, officially called a Comprehensive Economic and Trade Agreement, was signed in the presence of Prime Minister Narendra Modi and British Prime Minister Keir Starmer in London.Commerce and Industry Minister Piyush Goyal and his British counterpart Jonathan Reynolds inked the agreement.It will now require approval from the British Parliament before it can take effect. The process may take about a year.

# Indian Origin Astrologer Arrested in NY for $62K Scam



A 33 year old astrologer Hemanth Kumar Muneppa was arrested in Hicksville, New York. He is accused of scamming a 68year old woman out of $62,000. The woman believed that evil spirits were haunting her. Muneppa posed as a fortune teller and claimed to be able to remove the spirits.Muneppa ran a business called Anjana Ji. It offered services like astrology, evil spirit removal and love spells. The victim had already paid $20,000 for psychic services. She was about to withdraw an additional $42,000 when bank employees became suspicious.The staff at the bank alerted the police. Muneppa had driven the woman to the bank. Authorities arrested him on the spot. He faces charges of grand larceny and attempted grand larceny. He has also been charged with two misdemeanor counts of fortune telling.Muneppa pleaded not guilty during his arraignment. He was released without bail. He was ordered to wear an ankle monitor. The case is still under investigation. Authorities warn people to be cautious of similar scams.The scam involved exploiting the woman's fear of evil spirits. Muneppa used this fear to defraud her. The police continue to investigate the case.

# What Audacity! Reddy and Kamma Away From AP Politics?



It is an established predicament that two major caste communities of historically ruled Andhra Pradesh and Telangana for many decades now. The two communities in discussion are the Reddy and Kamma community.However, this topic came to discussion as Ramachandra Yadav, who has launched his own political party in Andhra Pradesh in the name of BCY. On the occasion, he made a set of wild comments regarding the Cast centric community building exercise in Andhra Pradesh.Three pointed out that the two major communities in the state, which happened to be Reddy and Kamma must be banned from politics.While this statement has grabbed the negative attention all over it is now becoming a topic of further discussion on social media as well. It is being reported that the two major communities that have historically been at the centre of the politics in the Telugu states simply can't be banned.It is further reported that some of the most historic chief minister in Andhra Pradesh history, including Senior NTR, Chandrababu Naidu and YS Jagan have created a large legacy for themselves and cannot be replaced. At the top of the chain, we have the Rajasekhar Reddy image, which cannot be differentiated from Telugu state politics.It has to be seen what kind of a further debate this topic would bring now as people are already commenting against the same now.

# Sundar Pichai Networth: Alphabet CEO Joins Billionaire Club

Sundar Pichai, the CEO of Alphabet Inc. and its subsidiary Google, has crossed a major financial milestone, joining the ranks of billionaires. The remarkable rise in Alphabet's stock prices has boosted Pichai's net worth to$1.1 billion, with some estimates from Forbes putting it at$1.2 billion. This impressive wealth accumulation comes at a time when Alphabet's market value has surpassed$1 trillion, marking an extraordinary achievement for the company.The surge in Alphabet's stock price, which saw a 4.1% rise recently, can be attributed to the company's strong earnings report, fueled by a high demand for artificial intelligence (AI) across its operations. Since the start of 2023, Alphabet has experienced a rapid rally in its stock price returning 120% to its investors, adding over$1 trillion to its market capitalization.Alphabet's growth has been significantly impacted by the



rise of AI technologies which have not only enhanced Google's core business but also propelled other Alphabet divisions, such as cloud computing into a period of rapid expansion. In its second-quarter earnings report, Alphabet revealed profits of$28.2 billion on revenues of$96.4 billion. Sundar Pichai, speaking about the company's performance, emphasized the role of AI in driving Alphabet's momentum. "AI is positively impacting every part of the business, driving strong momentum," he said.Sundar Pichai's rise to billionaire status is especially noteworthy given that he is a non-founder CEO. Unlike tech moguls such as Mark Zuckerberg of Meta and Jensen Huang of Nvidia, who gained their fortunes through equity stakes in their companies, Pichai's wealth is largely due to his leadership and the financial growth of Alphabet. This achievement places him in rare company within the tech world, where CEO salaries and bonuses can often reflect company growth, but few reach billionaire status without being a founder.


# The Trump Effect: Foreign buyers, especially from India and China Going Back Now!



The Donald Trump administration in the United States is marked with several reforms at the administrative level which is showing a significant impact on the immigration population across the country. Foreign buyers, especially from India and China, are now stepping back from buying homes in the United States. This change is mainly because of new policies introduced by Donald Trump after returning as U.S. President in 2025.His administration has made immigration rules stricter, added new taxes (tariffs) on foreign countries, and placed more limits on overseas investments in U.S. real estate. These actions have made international investors feel uncertain and unsafe about putting money into American properties. One major example is Canada. In May 2025, searches by Canadians for homes in the U.S. dropped by 26.4%, continuing a four-month decline. This started after Trump added a 25% tax on Canadian goods. Buyers from many countries are feeling the impact, and fewer people are looking to buy homes in the U.S.Even though foreign investment in U.S. real estate reached $56 billion between April 2024 and March 2025—33% more than the previous year most of that came before the new rules were announced. Now, with these changes, experts believe that future investment from countries like Canada, China, and India could drop even more.In short, the combination of high home loan rates, political tensions, and strict rules is making it harder for foreign buyers to invest in U.S. housing, which could hurt the real estate market.


# What Now! Meta Drops Wristbands To Control Computers!

Tech giant Meta has dropped one of its most significant technological advancements when it comes to wearable smart devices and here is allocated to the story behind the.Meta has unveiled a groundbreaking wristband that lets users control computers using hand gestures without even needing to move their fingers. This futuristic device, developed by Meta Reality Labs, is called the sEMG-RD wristband and uses surface electromyography (sEMG) technology.It works by detecting electrical signals from the muscles in the forearm. These signals are sent by the brain when a person intends to move their fingers or hand. The band can pick up these



tiny signals even if the hand stays still and turn them into digital commands.With this wristband, users can perform actions like moving a mouse cursor, clicking, typing, swiping, rotating their wrist, or even writing in the air. It allows air-writing at a speed of about 20.9 words per minute. The wristband doesn't need individual calibration because it has been trained on data from over 10,000 users, making it work immediately on most hands.Meta says this technology could change how people interact with devices, especially in virtual and augmented reality environments. Instead of traditional keyboards or touchscreens, users could soon control computers and AR glasses with just gestures. This could make digital interaction faster, more intuitive, and accessible for everyone.







# అది నా చేతుల్లో లేదు.. గిల్ కెప్టెన్సీపై శార్దూల్ కీలక ప్రకటన



భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కొనసాగుతోంది. నాలుగో టెస్ట్ మ్యాచ్ మాంచెస్టర్‌లో జరుగుతోంది. మ్యాచ్ రెండో రోజు భారత బౌలర్లు అంతగా ప్రభావం చూపలేకపోయారు. ఇంగ్లాండ్ ఓపెనర్లు జాక్ క్రాలీ, బెన్ డకెట్ కలిసి తొలి వికెట్‌కు 166 పరుగుల అద్భుత భాగస్వామ్యం నెలకొల్పారు. భారత బౌలర్ల ఎక్కువగా పరుగులు సమర్పించుకున్నారు. అయితే బౌలర్‌గా శార్దూల్ ఠాకూర్ సేవలను భారత జట్టు సరిగ్గా ఉపయోగించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో రెండో రోజు ఆట ముగిసిన తర్వాత శార్దూల్ ఠాకూర్ కీలక ప్రకటన చేశాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వైపు బంతిని నెడుతూ.. బౌలింగ్ ఇవ్వడం తన పని కాదని శార్దూల్ ఠాకూర్ అన్నాడు.భారత బౌలర్ల పేలవ ప్రదర్శనపై శార్దూల్‌ను ప్రశ్నించగా.. "బౌలింగ్ ఇవ్వడం కెప్టెన్ నిర్ణయం. అది నా చేతిలో లేదు. ఎప్పుడు బౌలింగ్ ఇవ్వాలో కెప్టెన్ నిర్ణయిస్తాడు. నేను ఈ రోజు మరో రెండు ఓవర్లు ఎక్కువగా వేయగలిగేవాడిని, కానీ అది కెప్టెన్ నిర్ణయం. ఫామ్‌ను కనుగొనడం కష్టం. కానీ నేను నా అనుభవాన్ని ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తాను. మేము చేసిన పరుగులు మంచి ప్రయత్నం. బంతి చాలా వేగంగా కదులుతోంది" అని శార్దూల్ ఠాకూర్ అన్నాడు. అయితే బౌలర్లు మెరుగైన ప్రదర్శన చేయగలిగే వారని ఆయన అంగీకరించారు. "కొత్త బంతితో మేము మెరుగైన ప్రదర్శన చేయగలిగే వాళ్ళం. పరుగులు వస్తూనే ఉన్నాయి. బౌలర్లకు ఇది కష్టం కాదు. మేము సహనంతో ఉండగలిగే వాళ్ళం. ఏ బంతులపై స్థిరంగా ఉండాలో మేము అంచనా వేయాలి" అని శార్దూల్ పేర్కొన్నాడు.రిషబ్ పంత్ గాయంపై కూడా శార్దూల్ ఠాకూర్ మాట్లాడాడు. "ఈ రోజు రిషబ్ పంత్ బస్సులో రాలేదు ఎందుకంటే అతను ఆస్పత్రిలో ఉన్నాడు. మేము వార్మప్ చేస్తున్నప్పుడు పంత్ మైదానంలో లేడు. అతని కాలికి గాయమైందనే సంగతి ఇదివరకే తెలిసిందే." అని శార్దూర్ ఠాకూర్ చెప్పుకొచ్చాడు.భారత్ మొదట బ్యాటింగ్ చేసి 114.1 ఓవర్లలో 358 పరుగులు చేసింది. దానికి సమాధానంగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ జట్టుకు అద్భుతమైన ఆరంభం లభించింది. ఓపెనర్లు బెన్ డకెట్, జాక్ క్రాలీ అర్ధశతకాలు సాధించారు. జాక్ క్రాలీ 113 బంతుల్లో 84 పరుగులు చేయగా.. బెన్ డకెట్ 100 బంతుల్లో 94 పరుగులు చేశాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 46 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ ఇంకా 133 పరుగుల వెనుకబడి ఉంది. మూడో రోజు భారత బౌలర్లు అద్భుతంగా పుంజుకోవాలి. లేకపోతే మ్యాచ్ భారత్ చేజారిపోతుంది.

# కొంపముంచిన శుభ్‌మన్ గిల్ చెత్త కెప్టెన్సీ

ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌ను ఆత్మవిశ్వాసంతో ప్రారంభించిన టీమిండియా ఆ జోరును కొనసాగించలేకపోయింది. తొలి రోజు పర్వాలేదనిపించిన భారత్.. రెండో రోజు పూర్తిగా తేలిపోయింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో దారుణంగా విఫలమైంది. తొలి రోజు ఆటకు 94 పరుగులు మాత్రమే జోడించింది. అనంతరం బౌలింగ్‌లో ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చేసిన తప్పిదం టీమిండియా కొంపముంచింది. ఈ తప్పిదాన్ని సద్వినియోగం చేసుకున్న ఇంగ్లండ్ ఓపెనర్లు బెన్ డకెట్, జాక్ క్రాలీ భారత బౌలర్లను చెడుగుడు ఆడారు. బజ్‌బాల్ బ్యాటింగ్‌తో పరుగుల మోత మోగించారు.తొలి ఓవర్‌ను జస్‌ప్రీత్ బుమ్రాతో వేయించిన శుభ్‌మన్ గిల్.. రెండో ఓవర్‌ను అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్‌కు ఇచ్చాడు. తొలి మ్యాచ్ ఆడుతున్నాననే బెరుకుతో పాటు ఒత్తిడితో బౌలింగ్ చేసిన అన్షుల్.. లైన్ మిస్సయ్యాడు. దాంతో బెన్ డకెట్ మూడు బౌండరీలు బాది టచ్‌లోకి వచ్చాడు. ఈ మూడు బౌండరీలు ఇంగ్లండ్ ఓపెనర్లు ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. లార్డ్స్ టెస్ట్‌లో కొత్త బంతితో మెరుగైన ప్రదర్శన చేసిన సిరాజ్‌తో కాకుండా అన్షుల్ కంబోజ్‌కు బంతినిచ్చి గిల్ ఘోర తప్పిదం చేశాడు. కామెంటేటర్లు సైతం శుభ్‌మన్ గిల్ నిర్ణయాన్ని తప్పుబట్టారు. ఫస్ట్ స్పెల్‌ను ప్రైమ్ బౌలర్లతో వేయించాలని, ఈ విషయంలో గిల్ తప్పు చేశారని అన్నారు.క్రీజులో సెట్ అయిన బెన్ డకెట్, జాక్ క్రాలీ.. స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశారు. బుమ్రాపై కూడా ఎదురు దాడికి దిగారు. ఆ తర్వాత సిరాజ్, శార్దూల్ ఠాకూర్‌ను బరిలోకి దించినా ఫలితం లేకపోయింది. జడేజా వచ్చి ఈ జోడీని విడదీసాడు. స్పిన్ ప్రభావం చూపుతున్నప్పుడు శుభ్‌మన్ గిల్.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక్క ఓవర్ వేయలేదు. గిల్ కెప్టెన్సీ తప్పిదాలతో బౌలర్లు మూల్యం చెల్లించుకున్నారు.ఇక రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 46 ఓవర్లలో 2 వికెట్లకు 225 పరుగులు చేసింది. ఓపెనర్లు బెన్ డకెట్(100 బంతుల్లో 13 ఫోర్లతో 94), జాక్ క్రాలీ (113 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 84) తృటిలో శతకాలు చేజార్చుకున్నారు. క్రీజులో ఓలిపోప్(16 బ్యాటింగ్)తో పాటు జోరూట్(0 బ్యాటింగ్) ఉన్నాడు. భారత బౌలర్లలో అరంగేట్ర పేసర్ అన్షూల్ కంబోజ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ తీసారు.

# వర్క్ లైఫ్ బ్యాలెన్స్ పై మిల్కీ బ్యూటీ సెన్సేషనల్ కామెంట్స్



ఫిల్మ్ ఇండస్ట్రీలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్ పై తీవ్ర చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది ఈ విషయంపై మాట్లాడి తమ తమ అభిప్రాయాలను వెల్లడించగా ఇప్పుడు మిల్కీ బ్యూటీ తమన్నా లాంగ్ వర్కింగ్ అవర్స్ మరియు హెల్తీ షెడ్యూళ్ల అవసరం గురించి మాట్లాడారు. రీసెంట్ గా జరిగిన ఇండియన్ కౌచర్ వీక్ సందర్భంగా తమన్నా ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ విషయంలో తమన్నా మాట్లాడుతూ తన వ్యక్తిగత అభిప్రాయాలను చాలా నిజాయితీగా వెల్లడించారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ను తాను నమ్మనని, మనలో ఉండే ఇన్నర్ బ్యాలెన్స్ ను మాత్రమే తాను నమ్ముతానని తమన్నా ఈ సందర్భంగా పేర్కొన్నారు. అసలు వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అనేది అబద్ధమనేది తన అభిప్రాయమని, మనం బ్యాలెన్స్ గా ఉంటే ఆ తర్వాత వర్క్, లైఫ్ బ్యాలెన్స్‌గా ఉంటాయని తమన్నా అన్నారు.దీపికా పందుకొణె స్పిరిట్ సినిమా నుంచి తప్పుకోవడానికి చెప్పిన ప్రధాన కారణం వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అన్న విషయం తెలిసిందే. డైరెక్టర్ సందీప్ రెడ్డి దీపికాను 8 గంటలు వర్క్ చేయమని అడగ్గా దాన్ని ఆమె రిజెక్ట్ చేయడంతో ఫిల్మ్ ఇండస్ట్రీలో వర్కింగ్ అవర్స్ అనేది హాట్ టాపిక్ గా మారింది. ఇలాంటి టైమ్ లో తమన్నా ఈ వ్యాఖ్యలు చేయడంతో అవి నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇదిలా ఉంటే ఇండియా కౌచర్ వీక్ లో తమన్నా రాహుల్ మిశ్రా లేటెస్ట్ కలెక్షన్లలో రెండు రకాల కస్మ్ కోచర్ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. అందులో భాగంగా ముందుగా శరీరానికి అతుక్కుని పోయే డిజైనర్ వేర్ లో సింపుల్ మేకప్ తో తడి జుట్టుతో కనిపించగా, ఆ తర్వాత ఓ ఫ్లోరల్ లెహంగాలో మరింత అందంగా కనిపించారు. ఈ దుస్తుల్లో తమన్నా మునుపటి కంటే అందంగా ఉందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# తారక్ 'వార్ 2'.. ఆ రూట్లో ఫస్ట్ ఇండియన్ మూవీ




టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ ప్రముఖ కథానాయకుడు హృతిక్ రోషన్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ వార్-2. స్పై జోనర్ లో యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమాతోనే తారక్.. బీ టౌన్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. దీంతో సినీ ప్రియులు, అభిమానులు.. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ లో భాగంగా రూపొందుతున్న వార్-2ను భారీ బడ్జెట్ తో ఆదిత్య చోప్రా నిర్మిస్తుండగా.. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు ఆగస్టు 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా చిత్రాన్ని విడుదల చేయనున్నారు. తెలుగు, హిందీతోపాటు తమిళ భాషల్లో సినిమాను రిలీజ్ చేయనున్నారు వార్-2 మేకర్స్.అయితే రిలీజ్ కు ముందే వార్-2 మూవీ అరుదైన ఘనత సాధించింది. క్రేజీ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. దేశవ్యాప్తంగా సినిమా డాల్బీ అట్మోస్ లో రిలీజ్ కానుంది. దీంతో భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానున్న తొలి ఇండియన్ డాల్బీ సినిమాగా వార్-2 నిలవనుంది. అందుకు గాను ఇప్పటికే మేకర్స్ ఏర్పాట్లు చేస్తున్నారు.ఆడియన్స్ కు స్పెషల్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇచ్చేందుకు ఆ నిర్ణయం తీసుకున్నట్లు మేకర్స్ తెలిపారు. దీంతో సినీ ప్రియులు, అభిమానులు.. డాల్బీ అట్మోస్ సౌండ్ ను ఫుల్ ఎంజాయ్ చేయనున్నారని తెలిపారు. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో వార్-2 కొత్త శకానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు మేకర్స్.విదేశాల్లో కూడా అత్యధిక సంఖ్యలో డాల్బీ అట్మోస్ షోలను ప్రదర్శించనున్న చిత్రంగా వార్ 2 నిలవనుందని తెలిపారు మేకర్స్. అయితే రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న వేళ.. మేకర్స్ ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు. రీసెంట్ గా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. పవర్ ప్యాక్డ్ గా ఉన్న గ్లింప్స్.. అందరినీ ఆకట్టుకుని సోషల్ మీడియాలో అలరిస్తోంది.అదే సమయంలో ఇప్పుడు మరిన్ని అప్డేట్స్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. తెలుగులో ఓ భారీ ఈవెంట్ ను కూడా ప్లాన్ చేస్తున్నారని సమాచారం. జూనియర్ ఎన్టీఆర్ చీఫ్ గెస్ట్ గా అటెండ్ అయ్యి.. మరింత బజ్ క్రియేట్ చేయనున్నారని తెలుస్తోంది. అందుకు సంబంధించిన అనౌన్స్మెంట్ రానుందని వినికిడి. మరి సినిమా ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# అమ్మడిలో ఆ బెంగ కనపడట్లేదే..?



ఉప్పెనతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి అంతకుముందు మోడలింగ్ లో మెప్పించింది. ఐతే ఒక సినిమా చేసే దాకా ఆమెకు పెద్దగా గుర్తింపు రాలేదు. ఐతే ఎప్పుడైతే ఉప్పెన బ్లాక్ బస్టర్ అయ్యిందో అమ్మడు సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ ఫ్లోలో వరుస క్రేజీ ఛాన్స్ లు అందుకుంది. తొలి సినిమా హిట్టు పడితే ఆ పాజిటివిటీ వేరేలా ఉంటుంది. ఐతే అదొక్కటే ఉంటే సరిపోదు తర్వాత సినిమాలు ఆడియన్స్ ని ఎంగేజ్ చేయాలి. ఒకటి కాకపోతే మరొకటైనా అదే రేంజ్ సక్సెస్ సాధించాలి.కానీ బ్యాడ్ లక్ ఏమో కానీ ఉప్పెన హిట్ తర్వాత శ్యాం సింగ రాయ్, బంగార్రాజు సినిమాలతో పర్వాలేదు అనిపించుకున్న కృతి శెట్టి ఆ తర్వాత చేసిన సినిమాలన్నీ కూడా నిరాశ పరిచాయి. కృతి శెట్టి చేస్తున్న సినిమాలన్నీ ఫెయిల్ అవ్వడంతో ఆమె గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. లాస్ట్ ఇయర్ శర్వానంద్ తో మనమే సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమా తో కూడా అమ్మడు పెద్దగా మెప్పించలేదు.సినిమా ఫలితాలు ఎలా ఉన్నా నటిగా కృతి శెట్టి కూడా అంత గొప్ప పర్ఫార్మెన్స్ లు ఇచ్చింది లేదు. అందుకే మిగతా హీరోయిన్స్ లానే ఆమెను కూడా లైట్ తీసుకున్నారు ఆడియన్స్. ప్రేక్షకులు ఆసక్తి చూపిణట్లేదు కాబట్టే దర్శక నిర్మాతలు కూడా ఆమెను తీసుకోవట్లేదు. ఐతే తెలుగులో వర్క్ అవుట్ కావట్లేదని తమిళ్ కి షిఫ్ట్ అయ్యింది కృతి శెట్టి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది కృతి.ఐతే సినిమాల ఛాన్స్ లు ఎలా ఉన్నా తన సోషల్ మీడియా ఫోటో షూట్స్ విషయంలో వెనక్కి తగ్గట్లేదు కృతి శెట్టి. మొదట్లో గ్లామర్ షో విషయంలో డౌట్ పడ్డ కృతి శెట్టి ఈమధ్య రెచ్చిపోయి మరీ గ్లామర్ షో చేస్తుంది. ఐతే ఈ షోల వల్ల ఏమైనా అవకాశాలు వస్తాయా లేదా అన్నది చూడాలి. ఐతే అవకాశాలు రావట్లేదు అనే బెంగ ఏమాత్రం తనలో కనిపించకుండా ఫోటో షూట్స్ తో మెప్పిస్తుంది కృతి శెట్టి. మరి అమ్మడు తిరిగి టాలీవుడ్ లో ఎప్పుడు కంబ్యాక్ ఇస్తుందో చూడాలి. కోలీవుడ్ లో మాత్రం చేస్తున్న రెండు సినిమాల మీద కృతి శెట్టి చాలా హోప్స్ పెట్టుకుంది. మరి ఈ సినిమాలతో అమ్మడి ఫేట్ మారుతుందేమో చూడాలి.

# తల్లి అవాలనుంది.! కానీ..



ఆడవాళ్లకు మాతృత్వం అనేది ఎంతో గర్వం. ఆడదానిగా పుట్టాక అమ్మ అని పిలిపించుకోవాలని ఎవరికైనా ఉంటుంది. దానికి ఎంతటి సెలబ్రిటీలైనా మినహాయింపు కాదు. అందరిలానే తనకు కూడా అమ్మ కావాలని ఉన్నట్టు సక్సెస్‌ఫుల్ హీరోయిన్, మరాఠీ భామ మృణాల్ ఠాకూర్ చెప్తున్నారు. అయితే అమ్మడి కామెంట్స్ విని అంతా షాకవుతున్నారు.టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ హీయిన్లలో మృణాల్ ఠాకూర్ కూడా ఒకరు. మృణాల్ ముందు బాలీవుడ్ లో పరిచయమైనా అక్కడ తనకు రావాల్సిన గుర్తింపు రాలేదు. అయితే ఏ ముహూర్తాన సీతారామం సినిమా చేశారో కానీ అప్పట్నుంచి మృణాల్ కెరీర్ టర్న్ అయిపోయింది. సీతారామంతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు మృణాల్.ఆ సినిమా తర్వాత అమ్మడికి అవకాశాలు క్యూ కట్టాయి. కానీ మృణాల్ మాత్రం చాలా సెలెక్టివ్ గా సినిమాలను ఎంపిక చేసుకుంటూ కెరీర్ లో ముందుకెళ్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో షానియెల్ డియో దర్శకత్వంలో అడివి శేష్ హీరోగా డెకాయిట్ అనే సినిమా చేస్తున్న మృణాల్ మరో వైపు బాలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం మృణాల్ నటించిన సన్నాఫ్ సర్దార్2 రిలీజ్ కు ముస్తాబవుతుంది.ఆ చిత్ర ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న మృణాల్ పెళ్లిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనక్కూడా త్వరగా పెళ్లి చేసుకుని, పిల్లలను కనాలని ఉందని చెప్పిన మృణాల్, ఫ్యూచర్ లో భర్త, పిల్లలతో కలిసి ఉన్న లైఫ్ గురించి నిరంతరం కలలు కంటుంటానని అన్నారు. కానీ ప్రస్తుతానికి మాత్రం తన ఫోకస్ మొత్తం కెరీర్ పైనే ఉందని, ఇంకా ఇండస్ట్రీలో చాలా చేయాలనుకుంటున్నట్టు మృణాల్ తెలిపారు. కెరీర్ పరంగా ఫుల్ గా శాటిస్‌ఫై అయ్యాకే వ్యక్తిగత జీవితంపై ఫోకస్ చేస్తానని మృణాల్ చెప్పిన మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే మృణాల్ ఈ విషయంలో చాలా తెలివిగానే ఆలోచిస్తున్నారు. పెళ్లి తర్వాత ఎంతలేదన్నా హీరోయిన్లకు ఆఫర్లు తగ్గడం కామన్. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే మృణాల్ పర్సనల్ లైఫ్ పై ఫోకస్ చేయడం లేదని అనుకోవచ్చు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM